SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్రపత్రిక

Regd. H. No 506 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 55, సంచిక 255

విజయవాడ, బుధవారం 18-12-1968 THE ANDHRA PATRIKA ఉదయం *** 6 పుటలు : 12 పైసలు

పొగాకు సమస్యల పరిష్కారానికి త్వరలోనే బోర్డు ఏర్పాటు

కేంద్ర వాణిజ్యమంత్రి వెల్లడి

ఎగుమతి అవకాశాల పరిశీలనార్థం విదేశాలకు ప్రతినిధి వర్గాన్ని పంపాలని నిర్ణయం

న్యూఢిల్లీ, డిశంబరు 17:

దేశంలో పొగాకు ఉత్పత్తిదారుల, వ్యాపారుల సమస్యల పరిశీలించడానికి త్వరలో ఒక సంస్థను (బోర్డును) నెలకొల్పనున్నారు.

ఆంధ్రప్రదేశ్‌నుంచి పొగాకు పండించే రైతుల తరపున వచ్చిన ప్రతినిధివర్గం వారికి వాణిజ్యమంత్రి శ్రీ దినేష్‌సింగ్ నేడిక్కడ వెల్లడించారు.

పొగాకుకు సంబంధించిన విదేశమార్కెట్ పరిస్థితులు పరిశీలించడానికి విదేశాలకు భారత ప్రతినిధివర్గాన్ని పంపనున్నటుల కూడా శ్రీ దినేష్‌సింగ్ చెప్పారు.

రాష్ట్రంలో నిల్వలు ఉన్న మూడు కోట్ల రూపాయల విలువగల పొగాకుకు మార్కెట్ సౌకర్యం చూపవలసిందిగా ఆంధ్రప్రదేశ్ వాణిజ్యమంత్రి శ్రీ కె. వి. నారాయణరెడ్డి అధ్యక్షతన వచ్చిన ప్రతినిధివర్గంవారు కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రంలోగల పరిస్థితుల పరిశీలనకు త్వరలో తమ శాఖ సహాయక అధికారులు, ప్రభుత్వ వాణిజ్య సంస్థ అధికారులు గల బృందాన్ని పంపుతామని కేంద్ర మంత్రి అన్నారు. నిల్వల విడుదల మార్గాలనుకూడా పరిశీలిస్తారన్నారు.

చక్కెర కోటాలో కోత తొలగింపు

రాష్ట్ర రేషనింగ్ ప్రధానాధికారి ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబర్ 17 : 1968 డిసెంబర్ రెండవ వారంలో చక్కెర రేషన్‌లో విధించబడిన కోతను 16వ తేదీ నుంచి తొలగించి పూర్వస్థితికి తీసుకొని రావడం జరిగినట్లు రేషనింగ్ ప్రధానాధికారి ఒక ప్రకటనలో తెలియచేశారు.

కార్డులు ఉన్నవారందరికీ యిప్పుడు మామూలు కోటాయే కాకుండా, రెండవ వారంలో రావలసిన కోటా కూడా లభిస్తుంది. దీనికి తోడు ఈ నెల పండుగ కోటాగా కార్డుకు పావుకిలో చొప్పున అదనంగా యిస్తారు.

దిగుమతి చేసుకోబడిన గోధుమల ధరను కూడా క్వింటాల్‌కు 5 రూపాయలు తగ్గించారు. ఇది కూడా 16వ తేదీ నుంచి అమలులోకి వస్తుంది.

నారాయణన్ అరెస్టు

మద్రాసు పోలీసుల చర్య

మద్రాసు, డిసెంబరు 17: కేరళ ఉగ్రవాద నాయక ప్రముఖుడు తల్లిచేరి పోలీసుస్టేషను దాడిలో భాగస్వామిగా పేర్కొనబడుతున్న కె. పి. నారాయణన్‌ను నగరంలోని ఒక లాడ్జిలో మద్రాసు పోలీసులు అరెస్టు చేశారు.

నిద్రపోతుండగా చుట్టుముట్టిన పోలీసులను చూచి నారాయణన్ ఆశ్చర్య చకితులయినారు. ఎట్టి అవరోధం కల్పించకుండా పోలీసులకు స్వాధీనమైనారు.

అరెస్టు విషయం కేరళ పోలీసు ఇనస్పెక్టర్ జనరల్‌కు తెలియచేయడం జరిగిందని మద్రాసు పోలీసు కమీషనర్ శ్రీ కుప్పుస్వామి పత్రికా విలేఖరులకు చెప్పారు. నారాయణన్‌ను కేరళ పోలీసులకు స్వాధీనపరుస్తారు.

విశ్వసనీయవర్గాలద్వారా తెలిసిన సమాచారంపై పోలీసులు అరెస్టు చేసే ప్రయత్నాలు చేశారని పోలీసుకమీషనర్ చెప్పారు. కేరళ అభ్యర్థనపై గాక తమంతతామే చేశామన్నారు.

తల్లిచేరి పోలీసు స్టేషనుపై దాడి విఫలమైన తరువాత ఉగ్రవాదులు తలో త్రోవను చీలిపోయారని నారాయణన్ పోలీసులకు చెప్పినట్లు తెలుస్తున్నది.

గత నెలాఖరులో ఎర్నాకుళం మీదుగా ఆయన కోయంబత్తూరు చేరారు. తిరుప్పూరులో అయిదు రోజులు ఉండి, డిసెంబర్ అయిదున మద్రాసు చేరారు. గత 12 రోజులుగా అనంతకృష్ణన్, వేణుగోపాల్ అనే పేరులతో ఉగ్రవాద నాయకుడు నారాయణన్ నగరంలో కొన్ని లాడ్జిలలో ఉంటూ స్నేహితుల సహాయం పొందుతున్నాడని పోలీసుకమీషనర్ చెప్పారు. పోలీసులు అనుమానిస్తారేమో నన్న బెదురుతో ఆయన ఉగ్రవాదులలో సంబంధాలు పెట్టుకోలేదు.

అత్యవసరసర్వీసుల బిల్లుఅమలువ్యవధి

3 ఏళ్లకు తగ్గింపు : ప్రభుత్వం అంగీకారం

న్యూఢిల్లీ డిసెంబర్ 17 :

అత్యవసర సర్వీసుల నిర్వహణాబిల్లు చెల్లుబాటును అయిదు నుంచి మూడు సంవత్సరాలకు పరిమితం చేయడానికి ప్రభుత్వం నేడు లోక్‌సభలో అంగీకారం తెలిపింది.

బిల్లులోని ప్రతి అధికరణానికి వ్యతిరేకంగా అయిదుగంటలపాటు ప్రతిపక్ష సభ్యులు తీవ్ర ప్రతిఘటన ప్రకటించిన అనంతరం ఆఖరులో శ్రీ జె. జి. షింద్రే (ఇండి) పై మేరకు ప్రతిపాదించిన సవరణను ప్రభుత్వం ఆమోదించింది.

సభలో బిల్లు ద్వితీయ పఠనం నేడు పూర్తి అయింది. రేపు తుది పఠనం జరుగుతుంది.

—:o:—

న్యూఢిల్లీ, డిశంబర్ 17: ఆంధ్రప్రదేశ్‌లోని అగ్నిగుండాల ప్రాంతంలోను, బీహార్‌లోని రేఖాగడల నుంచి రాగి వెలికి తీయడానికి హిందూస్తాన్ కాపర్ కార్పొరేషనువారు చర్యలు తీసుకుంటున్నారని లోక్‌సభలో సహాయ మంత్రి శ్రీ పి. సి. సేఠీ చెప్పారు.

ఆంధ్రప్రదేశ్‌లో వివిధ ప్రాంతాలలో 98 వేలటన్నుల రాగి నిల్వలు ఉన్నట్టు ఆయన శ్రీ విభూతి మిశ్రాకు లిఖిత పూర్వకమైన సమాధానంలో పేర్కొన్నారు.

భద్రాచలం బైలదిళ్ల రైలుమార్గం

మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 17 : బైలదిళ్ల భద్రాచలం రైలు లైను నిర్మించే విషయం దాని ప్రయోజనం దృష్ట్యా పునఃపరిశీలింపబడుతున్నట్లు రైల్వే మంత్రి పూనాచా శ్రీమతి లక్ష్మీకాంతమ్మకు నేడు లోక్‌సభలో సమాధానం చెప్పారు.

బైలదిళ్లలోనుంచి విశాఖపట్నం మీదుగా సాలీనా 60 లక్షల టన్నుల యినుప ఖనిజం ఎగుమతి కాగల అవకాశాలున్నాయి.

తిరునల్వేలీ— కన్యాకుమారి, నాగర్‌కోయిల్ — త్రివేంద్రం రైలు దారులు కూడా పరిశీలనలో వున్నాయని యింకా "సి గౌలీ— కాట్నీ" రైలు మార్గం మిగులు భాగం పూర్తి చేయబడుతుందని మంత్రి సభ్యులకు హామీ యిచ్చారు.



బిర్లా భవనం ఆవరణ స్వాధీనానికి ప్రభుత్వ నిర్ణయం

లోక్‌సభలో మంత్రి జగన్నాథరావు ప్రకటన. మొత్తం భవనాన్ని గాంధీ స్మారక చిహ్నం చేయవలసిన అవసరంలేదని వివరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 17.

గాంధీజీ అమరత్వం పొందిన బిర్లా భవన ప్రాంగణ భాగాలను భారతప్రభుత్వం స్వాధీనం చేసుకొని, మిక్కిలి భక్తి శ్రద్ధలతో ముందుగా, పవిత్రంగా దానిని పరిరక్షిస్తుందని వర్క్సు: గృహ నిర్మాణ శాఖామంత్రి శ్రీ జగన్నాథరావు నేడు లోక్‌సభలో ప్రకటించారు.

శ్రీ ఎ. శ్రీధరన్ (ఎస్. ఎస్. పి. కేరళ) కోరినట్లు బిర్లాభవనం యావత్తూ స్వాధీనం చేసుకుని, 'శాంతి దేవాలయం' గా మార్చవలసిన అవసరంలేదని మంత్రి చెప్పారు.

శ్రీ శ్రీధరన్, మరి కొందరు సభ్యులు ప్రతిపాదించిన సావధాన తీర్మానానికి జవాబిస్తూ మంత్రి పై ప్రకటన చేశారు. బిర్లా భవనాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని దీనిని జాతీయ స్మారక చిహ్నంగా రూపొందించాలని కోరుతూ కాంగ్రెస్ ఎం. పి. శ్రీ శశిభూషన్ ప్రారంభించిన నిరాహార దీక్ష రెండవ రోజులో పడింది.

బిర్లా భవనాన్ని స్వాధీనం చేసుకోవలసిందిగా ప్రభుత్వాన్ని కోరడంలో ధైర్యం ప్రదర్శించిన శ్రీ శశిభూషన్‌కు పలువురు ప్రతిపక్ష సభ్యులు, కాంగ్రెస్ సభ్యులు నివాళులు అర్పించారు.

సావధానతీర్మానానికి ప్రధానమంత్రి జవాబు యివ్వాలని శ్రీ శ్రీధరన్, ఆ తర్వాత శ్రీ ఎస్. ఎం. బెనర్జీ కోరారు.

సభలోనే వున్న ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి, శ్రీ జగన్నాథరావు ముందుగానే సిద్ధం చేసుకున్న ప్రకటనను చదివిన తర్వాత సభ్యులు వేసిన ప్రశ్నలకు జవాబు యివ్వలేదు.

ప్రార్థన ప్రదేశాన్ని ప్రభుత్వానికి అప్పగించడానికి బిర్లాభవనం యజమానులు యిష్టపడుతున్నట్లు ప్రభుత్వానికి తెలిసిందని, త్రవ్వబడినచోటుతోసహా, ఆ ప్రదేశం నిర్వహణకు, గాంధీజీ స్మృతికి ప్రజలు శ్రద్ధాంజలి ఘటించడానికి వీలుగా తగిన సౌకర్యాలు చేయడానికి ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోందని శ్రీ జగన్నాథరావు తెలిపారు.

సభవారు వెలిబుచ్చిన అభిప్రాయాలను, ప్రభుత్వం అర్థం చేసుకున్నదని, గాంధీజీ హత్యజరిగినప్పటినుంచి, బిర్లాభవనాన్ని స్వాధీనం చేసుకొని జాతీయ స్మారక చిహ్నన్ని నెలకొల్పే సమస్యను ఎప్పటికప్పుడు పరిశీలించడం జరిగిందని ఆయన అన్నారు.

గాంధిజీ ప్రార్థనా సమావేశాలు జరిపిన తోటలోని భాగాన్ని (వేసవి గృహంతో సహా) అసలు భవనం నుంచి వేరుగానే ఉంచాలని, గాంధీజీ స్మృతికి అంజలి ఘటించేందుకు ఈ తోటలోనికి ప్రజలు స్వేచ్ఛగా వచ్చి పోవడానికి వీలు కల్పించాలని, ఈ విషయం సభవారికి విదితమేనని ఆయన తెలిపారు.

ఈ కారణంగానే, 1955 లోను, అంతకు ముందు ఈ వ్యవహారం పరిశీలనకు వచ్చినప్పుడు ఆ ప్రదేశాన్ని స్వాధీనం చేసుకోవలసిన అవసరం లేదనే అభిప్రాయానికి రావడం జరిగిందన్నారు. అప్పటి ప్రధానమంత్రి చెప్పినట్లు ప్రార్థనా స్థలం యిదివరకటి మంచే పవిత్ర స్థలంగా భాసిల్లుతున్నదని, ఎవరైనా అక్కడకు పోవచ్చునని ఆయన తెలిపారు.

సభ్యుల అసంతృప్తి

మంత్రి సమాధానం సభ్యులకు అసంతృప్తిని కల్గించింది.

మహాత్మాగాంధి ఆఖరి శ్వాసను, కాల్పబడిన చోట విడిచారంటూ మంత్రి చేసిన వాదాన్ని శ్రీ అమృత్ నహతా (కాం) శ్రీ నావల్ కిషోర్ శర్మ (కాం) సవాలు చేశారు.

గాంధిజీ హత్య సమయంలో అక్కడే వున్న

(మిగతా 2 వ పేజీలో

జనరల్ ఇన్స్యూరెన్స్‌పై సాంఘిక కంట్రోల్

— బిల్లుకు రాజ్యసభ ఆమోదం

న్యూఢిల్లీ, డిశంబరు 17: జనరల్ ఇన్స్యూరెన్సు వ్యాపారంపై సామాజిక అదుపునకు సంబంధించిన బిల్లును నేడు రాజ్యసభ అంగీకరించడంతో ఈ ప్రతిపాదనకు పార్లమెంటు ఆమోదముద్ర పూర్తిగా లభించింది.

ఈ బిల్లుపై నేడు రాజ్య సభ చర్చలో పాల్గొన్న సభ్యులు పెక్కుమంది ఈ బిల్లులో ఉద్దేశించిన విధంగా ఇన్స్యూరెన్సు కంట్రోలరుకు విశేషమైన అధికారాలను ఇవ్వరాదని —గించారు. బిల్లులో సూచించిన సలహా సంఘానికి అధ్యక్షులుగా కంట్రోలరు కాక అధికారిని ఉంచాలని సూచించారు. అసలు జనరల్ ఇన్స్యూరెన్సుకు పూర్తిగా జాతీయం చేయాలని పెక్కుమంది సభ్యులు వాదించారు.

చర్చకు ఆర్థిక ఉపమంత్రి శ్రీ కె.సి. పంత్ సమాధానమిస్తూ, జనరల్ ఇన్స్యూరెన్సుద్వారా లభించే మొత్తాలు జీవితభీమాలో వలె పెద్దగా వుండవంటూ, ఈ వ్యాపారంలో "రిస్కు" హెచ్చుగా వున్నందున జాతీయకరణ సమంజసంకాదని ప్రభుత్వం భావించిందని అన్నారు. జనరల్ ఇన్స్యూరెన్సు వ్యాపారంలోని లోపాలసర్దుబాటుకు సాంఘిక అజమాయిషీ మంచి పద్ధతిగా వుండదన్నారు. అదీకాక జీవిత భీమా కార్పొరేషన్‌కు అనుబంధంగా వున్న కొన్ని భాగాలు జనరల్ ఇన్స్యూరెన్సును నిర్వహిస్తున్నవని, ప్రభుత్వ రంగం సంస్థల వ్యాపారం వీనికి వస్తున్నదన్నారు. పెట్టుబడిగా తనిఖీలు పద్ధతుల ద్వారా జనరల్ ఇన్స్యూరెన్సు వ్యాపారాన్ని మెరుగుపరచ వచ్చునన్నారు.

సాంకేతిక నిపుణులతో ఏర్పడే సలహా సంఘంవారు ప్రీమియంలను శాస్త్రీయ పద్ధతులలో రూపొందించ గలరన్నారు.

జనరల్ ఇన్స్యూరెన్సులో కొంత విదేశీ మారక ద్రవ్యం, కొన్ని దేశాలకు పోక తప్పదని, విమాన ప్రయాణాలు, నౌకా వాణిజ్యం వగైరాలలో "రిస్కు"ను విదేశాల సంస్థలకు కూడా విస్తరింప జేయడం అవసరమని అన్నారు. గతంలో ఇందువల్ల లాభం జరిగిందని చెప్పారు.

ఇన్స్యూరెన్సు కంట్రోలరుకు అధికారాలు దత్తం చేయడాన్ని శ్రీ పంత్ సమర్థించారు. చేసిన నిర్ణయాలకు పూర్తి బాధ్యత వహించే వారు ఎవ్వరో ఒకరు వుండాలన్నారు. కంట్రోలరుకు, సలహా సంఘానికి మధ్య అభిప్రాయ భేదం వచ్చే అంశాలు కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి రాగలవని చెప్పారు. కంట్రోలరుగా అధికారి వుండాలని పెక్కు ... లయ ఆయన చూడవలసి వుంటుందని, అధికార రహస్యాలచట్టం నిబంధనలు ఆయనకు వర్తించగలవని, అనధికారులకు ఇలాంటివి వుండవని కూడా అన్నారు.

ఉస్మానియాలో అణురియాక్టర్

అణుసంస్థ తయారీ : డి. ఎస్. రెడ్డి వెల్లడి

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి) హైదరాబాదు, డిసెంబరు 17:

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో అణు శాస్త్ర సంబంధమైన పరిశోధనలు జరపటానికి కొన్ని కోట్ల రూపాయల ఖర్చు అయ్యే "అణు రియాక్టర్" పథకం ఒకదానిని కేంద్ర అణు విద్యుచ్ఛక్తి మండలి రూపొందిస్తున్నది.

ఈ పథకంకోసం నిజాం ధర్మనిధినుంచి ఒకకోటి రూపాయలు పైగా సహాయం లభిస్తుంది.

త్వరలో పదవీ విరమణ చేయనున్న ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు డాక్టర్ డి. ఎస్. రెడ్డి ఈ విషయాలను నేడిక్కడ ఒక పత్రికా గోష్ఠిలో వెల్లడించారు.

ఈ పథకం అమలు జరుపడానికి ప్రారంభ దశలో అమెరికా జర్మనీ, బ్రిటన్ దేశాల అణుశాస్త్ర నిపుణులు సహకరింపగలరని డాక్టర్ రెడ్డి అన్నారు.

నిజాం ధర్మనిధినుంచి లభించే కోటి రూపాయలు గాక కేంద్ర ప్రభుత్వం, అణువిద్యుచ్ఛక్తి మండలి, ఫోర్డు ఫౌండేషన్‌లనుంచి కూడా అదనపు నిధులకోసరం ప్రయత్నం చేయగలమని డాక్టర్ రెడ్డి చెప్పారు. ఈ పథకం విస్తరణ కార్యక్రమాన్ని బట్టి ఖర్చు కొన్నికోట్ల రూపాయలలో వుంటుందని, అణువిద్యుచ్ఛక్తి మండలినుంచి ఖరారైన పథకం అందేవరకు స్పష్టంగా ఎంత వ్యయం అయ్యేదీ చెప్పజాలమని ఆయన పేర్కొన్నారు.

అణు రియాక్టర్ ఇక్కడ నెలకొల్పితే ఆగ్నేయాసియాలోవున్న విశ్వవిద్యాలయాలలో ఉస్మానియా విశ్వవిద్యాలయమే ఈ సౌకర్యం వున్న మొట్టమొదటి విశ్వవిద్యాలయం అవుతుందని ఆయన చెప్పారు.

అణు శాస్త్రానికి సంబంధించి అదనపు విజ్ఞానాన్ని గడించి రావటానికి కొంతకాలం క్రితం కొందరు శాస్త్రవేత్తలు విదేశాలకు భారత దేశంనుంచి వెళ్లారనీవారు, త్వరలో తిరిగి రాగలరని, వారు అమెరికా, జర్మనీ, బ్రిటన్ నిపుణుల సహాయంతో ఈ విభాగాన్ని నిర్వహించగలరని డాక్టర్ రెడ్డి అన్నారు.

ఇక్కడికి ఇరవైఎనిమిది మైళ్ల దూరంలో రంగాపూరువద్ద నిర్మిస్తున్న 48 అంగుళాల రిఫ్లెక్టర్ దూరదర్శిని విషయంలో సహాయపడటానికి అమెరికా నిపుణులు కొంత మంది ఇక్కడికి వచ్చారనీ, రంగాపూర్ వద్ద పని చురుకుగా సాగుతున్నదని డాక్టర్ రెడ్డి చెప్పారు.

—:o:—

ఉస్మానియాకు విరాళాల వాగ్దానం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 17: కొత్త విద్యాభివృద్ధి పథకాలు చేపట్టే ఉద్దేశ్యంతో ఉస్మానియా విశ్వవిద్యాలయం స్వర్ణోత్సవాల సందర్భంగా జరిపిన విరాళాల సేకరణ కృషి ఫలితంగా ఇంతవరకు రూ. 30 లక్షలకు పైగా వాగ్దానాలు వచ్చాయి.

ఇందులో యింతవరకు చేతికి అందిన మొత్తం నియ లక్షలకు మించదు. దీనిలో రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన లక్ష రూపాయలు కూడా ఉంది. రాష్ట్రప్రభుత్వం మొత్తం రూ. 5 లక్షల విరాళం యివ్వడానికి నిర్ణయించింది.

మత ప్రాతిపదికపై చెన్నారెడ్డి ప్రచారం

సుప్రీం కోర్టు తీర్పు వివరాలు

న్యూఢిల్లీ, డిశంబరు 17: మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి మతప్రాతిపదికపై విజ్ఞప్తి చేశారనీ, ఆ విధంగా ఆయన ఎన్నిక అవినీతిచర్యకు పాల్పడ్డారనీ సుప్రీంకోర్టు నేడు తీర్పు యిచ్చింది

తాండూరు నియోజకవర్గం నుంచి రాష్ట్ర శాసన సభకు తమ ఎన్నిక చెల్లదని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు యిచ్చినతీర్పుపై డాక్టర్ చెన్నారెడ్డి చేసిన అప్పీలుపై సుప్రీం కోర్టు తీర్పు యిచ్చింది. శ్రీ రెడ్డి అప్పీలు విచారిస్తున్న సుప్రీంకోర్టు గత నెల త్రోసివేస్తూ తీర్పునకు కారణాలను తర్వాతతెలియచేయగలమని తెలిపింది.

తనకు అనుకూలంగా వోటు చేయకపోతే ప్రాణాలు ఉండవని వోటర్లను డాక్టర్ రెడ్డి ఆయన ఏజంట్లు బెదిరించారని శ్రీ చెన్నారెడ్డిపై ఆరోపించడం జరిగింది.

తాండూరులో వోటర్లకు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం ద్వారా, ఆయన అవినీతి చర్యకు పాల్పడ్డారని కూడా శ్రీ రెడ్డిపై ఆరోపించారు ఆయన ఈ శిబిరంలో సివిల్ సర్జన్‌లతోడ్పాటును పొందారు

ఈ శిబిరంతో శ్రీ రెడ్డికి ప్రత్యక్ష సంబంధం ఏమీ లేనందున ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం అవినీతి చర్య కాదని సుప్రీం కోర్టు తీర్పులో పేర్కొంది.

ముస్లిం వోటర్లకు విజ్ఞప్తి చేసే విషయంలో డాక్టర్ రెడ్డికి వ్యతిరేకంగా కోర్టు తీర్పు యిచ్చింది. అప్పీలులో పేర్కొన్న ఇతర అంశాలపై కోర్టు నిర్ణయాన్ని తీసుకోలేదు.

డాక్టర్ రెడ్డి ... ఒక ... శ్రీ ... నిం ... మత ప్రాతిపదికపై ముస్లిం వోట్లకు విజ్ఞప్తి చేస్తూ కరపత్రాలు పంచడం, ఆ విందుకు డాక్టర్ రెడ్డి హాజరు కావడం యిజావులయినప్పుడు, శ్రీ చెన్నారెడ్డి అవినీతి చర్యకు దిగారన్న విషయం నిస్సందేహంగా ఋజువయినట్లేనని సుప్రీంకోర్టు తీర్పులో పేర్కొన్నది..

డాక్టర్ పి. సి. పవాటి

హైదరాబాద్, డిశంబరు 17: పంజాబ్ గవర్నర్ డాక్టర్ పి. సి. పవాటే 18వ తేదీన సాయంత్రం 3—50 గంటలకు బెంగుళూరు నుంచివిమానంలో యిక్కడకు వస్తారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం వారి కార్యక్రమానికి హాజరవుతారు. 19న సాయంత్రం 4—30 గంటలకు ఢిల్లీ వెళతారు. రాజభవన్‌లో మకాం చేస్తారు.

ధర్మవరం-గుంతకల్ బ్రాడ్‌గేజి లైను

ప్రాథమిక సర్వే పూర్తి: హైదరాబాద్-మద్రాసు ఎక్స్‌ప్రెస్ వేగం పెంచే యోచన

బెంగుళూరు, డిసెంబరు 17: బెంగుళూరు - ధర్మవరం సెక్షనును బ్రాడ్‌గేజిగా మార్చే పనితో, ధర్మవరం నుంచి గుంతకల్లు వరకు ప్రత్యేకంగా బ్రాడ్‌గేజి లైను వేయడానికి ప్రాథమిక అంచనాలు సత్వరంలో చేపట్టబడుతుంది. దక్షిణ రైల్వే జనరల్ మేనేజరు శ్రీ ఎ. టి. నారాయణన్ నేడిక్కడ పత్రికా గోష్ఠిలో చెప్పారు.

విశాఖ ఓడరేవు తీరం కోత
రాష్ట్రానికి కేంద్రం సాయం

న్యూఢిల్లీ, డిసెంబరు 17: విశాఖపట్నంలో ... 1100 అడుగుల తీరం ... 68 నుంచి ...

అగ్ని ప్రమాదం

విజయవాడ, డిసెంబరు 17: ... 4 పెద్ద పాకలు ... 30 ...

మొరార్జీ తిరస్కృతి

న్యూఢిల్లీ, డిసెంబరు 17: ఆదాయం పన్ను మినహాయింపు పరిమితిని రూ 4 వేల నుంచి రూ 6 వేలకు పెంచాలని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ సి. డి. పాండే చేసిన సూచనను ఉప ప్రధాని మొరార్జీదేశాయ్ నేడు రాజ్యసభలో త్రోసిపుచ్చారు.

కరాచీలో పెద్ద నిరసన ప్రదర్శన

కరాచి, డిసెంబరు 17: ప్రజాస్వామ్య పునరుద్ధరణకు పాకిస్తాన్ ప్రజాస్వామిక ఉద్యమం (పి. డి. ఎం.) ... జాతీయ విద్యార్థి ... నిర్వహించిన ... కరాచీ ... ప్రదర్శనలు జరిగాయి.

''ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాలి'' ''రాజకీయ ఖైదీలను విడుదల చేయాలి'', ... నినాదాలు ... పోలీసులు ప్రదర్శకుల వెనుకనే వెళ్లారు.

ఇదే పండుగ రోజున నిరసన దినం జరిపినా ... పి.డి. ఎం. అధ్యక్షుడు నవాబ్జాదా ... పాకిస్తాన్ పీపుల్స్ పార్టీలతో సహా ప్రతిపక్షాలు, ఎయిర్ మార్షల్ అస్గర్‌ఖాన్, ... లెఫ్టినెంట్ జనరల్ ఆజంఖాన్ ... 1956 ... పునరుద్ధరించాలని కోరారు.

ఉస్మానియా స్నాతకోత్సవాలు

(''ఆంధ్రపత్రిక'' ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 17: ఉస్మానియా విశ్వవిద్యాలయం జనవరిలో మూడు స్నాతకోత్సవాలను జరుపుతున్నది.

జనవరి తొమ్మిదవ తేదీన జరిగే ప్రత్యేక స్నాతకోత్సవంలో ఇరాన్ ప్రభువుకు, జనవరి, 17న జరిగే ప్రత్యేక స్నాతకోత్సవంలో నిజాం ప్రభువు ముకర్రంజాకు రక్షణశాఖ విజ్ఞాన శాస్త్ర సలహాదారుడు డాక్టర్ సూరి భగవంతం ... భారత దేశంలోలేరు. డాక్టర్ భగవంతం ... ఈ ఉత్సవాలకు హాజరు కాలేకపోయారు. జనవరి 18వ తేదీన మామూలుగా ప్రతిఏటా జరిగే స్నాతకోత్సవం జరుగుతుంది.

మద్రాసులో తుఫాను
విమానసర్వీసులకు ఆటంకం

మద్రాసు, డిసెంబరు 17: బంగాళాఖాతములో ఏర్పడిన తీవ్రమైన తుఫానుల ఫలితముగా పెనుకుండపోత, ఆకాశంలో కారుమేఘాలు కమ్మినందున మద్రాసునుంచి బయలు దేరవలసిన, మద్రాసుకు రావలసిన విమాన సర్వీసులకు అంతరాయం కలిగింది.

బొంబాయినుంచి ఉదయం వచ్చే కార్వెల్లి విమానాన్ని బెంగుళూరుకు తరలించి, నాలుగు గంటలు ఆలస్యంగా మద్రాసు విమానాశ్రయానికి రప్పించారు. ఢిల్లీకి బయలుదేరవలసిన విమానాలు కూడా మూడు గంటలకు పైగా ఆలస్యమైనాయి. అలానే కలకత్తా సర్వీసుకు కూడా కొంత అంతరాయం కలిగింది.

మద్రాసు నగరంలోను, పరిసరాలలోను పెద్ద ఉదయం నుంచి జల్లులు పడుతున్నాయి.

తుఫాను తాకిడి

బంగాళా ఖాతంలో ఏర్పడిన తీవ్రమైన వాయుగుండం నేటి రాత్రికి నాగపట్నం వద్ద తీరాన్ని తాకగలదని మీనంబాకం లోని వాతావరణ కేంద్రం వారు ప్రకటించారు. దీని ప్రభావంవల్ల తమిళనాడులో వచ్చే 36 గంటలలోను వేగంగా గాలి వీస్తుంది. వర్షం కూడా కురుస్తుంది. తంజావూరు, రామనాధపురం జిల్లాల తీరప్రాంతాలకు సముద్రపు అలల తాకిడి కూడా వుంటుంది.

కోదండరామ సైనిక స్కూలు

విజయవాడ, డిసెంబరు 17: ఆకాశవాణి విజయవాడ కేంద్రం గురువారం రాత్రి 10 గంటలకు ''కోరుకొండ'' సైనికస్కూలు ... ''డాక్యుమెంటరీని'' ప్రసారం చేస్తుంది. దీనిని శ్రీ ఎస్. శంకరనారాయణ నిర్వహిస్తారు.

5 లక్షల ఆహార ధాన్యాలు
నవంబర్‌లో నిఘా బృందం స్వాధీనం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 17: ఆహార ధాన్యాల దొంగరవాణాలు ... 202 ...

... శ్రీ గురునాథరావు ... 215 మంది దొంగరవాణా దారులను ...

నిఘా సంఘం ... నవంబర్‌లో జరిగిన 14 దాడులలో ... 85 మంది దొంగ రవాణాదారులు అరెస్టు అయినారు. రైళ్ళద్వారా దొంగరవాణా చేస్తారు, అనంతపురం సరిహద్దులలో కొంత ఎక్కువగా ఉన్నట్లు తెలిసిందని శ్రీ గున్నాథరావు అన్నారు. ఇందు గురించి నిఘా సంఘం జాగ్రత్తగా కనిపెడుతున్నది.

నవంబర్‌లో పోలీసు ... పైన కూడా రహస్య సోదాలు ... ఆయన అన్నారు.

పవిత్ర వలువలు ఊడదీసిన గ్రామస్థులు

నాగపూర్, డిసెంబరు 17: గ్రామంలో ... ఆమె ఫిర్యాదును పరిశీలించిన పోలీసులు యదార్థమని తెలుసుకుని 20 మందినిఅరెస్టు చేశారని ఉపమంత్రి చెప్పారు.

రాజధానిలో విద్యార్థి యువజన ప్రదర్శన

హైదరాబాద్, డిసెంబరు 17: నిరుద్యోగానికి నిరసనగా ఆంధ్రప్రదేశ్ విద్యార్థి ఫెడరేషన్, యువజన ఫెడరేషన్‌వారు 18వ తేదీన రాజధానిలో ప్రదర్శన జరుపుతారు. నిరుద్యోగ నివారణకు నిరసనగా ఇలాంటి ప్రదర్శన జరపాలని అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ ఆదేశించింది.

కేరళలో దౌర్జన్యకాండ
గవర్నర్ హెచ్చరిక

కొచ్చిన్, డిసెంబరు 17: ...

మద్రాసు-హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్ వేగం పెంపు

...

విశాఖపట్నం పోర్టుట్రస్ట్
టెండరు నోటీసు

...

టెండర్ల మొత్తం: రు. 51,464/-

చీఫ్ ఇంజనీర్

ఆకాశవాణి వార్తల ప్రసారపు వేళలలో మార్పు సమర్థనీయం
రాజ్యసభలో మంత్రి షా ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 17: ఆకాశవాణి వార్తల ప్రసారాల వేళలలో ఇటీవల చేసిన మార్పులను రేడియో, సమాచార శాఖ మంత్రి శ్రీ కె. కె. షా నేడు రాజ్యసభలో సమర్థించారు.

ఆకాశవాణి ఉదయం వేళలో ఇస్తున్న వార్తలకంటే హిందీ వార్తలకు ప్రాధాన్యతను ఇస్తున్నందుపై శ్రీ పి.డి. మణి(ఇండి) అడిగిన ...

... అని ఆయన అన్నారు.

శ్రీ ఆర్. టి. పార్థసారధి(కాం)మాట్లాడుతూ ఆకాశవాణి హిందీకి ప్రాధాన్యం ఇవ్వ ... మార్పు చేయకుండా ... హిందీ వార్తలు ఉదయం 7-45 గంటలనుంచి వినిపించబడుతున్నారు.

ఈ మార్పు ... మద్రాసులో హిందీ వ్యతిరేక ఆందోళన ...

శ్రీ షా, ఆ వర్గం నిరాశాన్ని ... మలచుకోలేదని, అయితే తాను, శ్రీ ... దక్షిణ ... అభిప్రాయాలు ... తెలుసుకున్నామని అన్నారు.

శ్రీమతి యశోదారెడ్డి (కాం) మాట్లాడుతూ, ఈ నిర్ణయం ''న్యాయ రహితమైనది,'' దక్షిణాది ప్రజలకు బాధ కలిగించిందని అన్నారు. ... దక్షిణాదితో ... తెలుసుకోవాలన్నారు.

ఈ వేళల మార్పు ... చర్చలు జరిగాయి. తుది చర్చలకు గాను శ్రీ రాజా త్వరలో ఢిల్లీ వెళుతున్నారు.

ఆ అభిప్రాయాన్ని శ్రీ షా వ్యతిరేకించారు.

శ్రీ రాజనారాయణ (కాం) మాట్లాడుతూ, రాజ్యాంగంలో హిందీ ఉర్వాతఇంగ్లీషు వచ్చిందని, మొత్తం వార్తా ప్రసారాలకాలంలో సమానంగా రెండుసంతులు హిందీకి మిగతాది ఇంగ్లీషులో కేటాయించాలని అన్నారు. మార్పులను ఆయన సమర్థించారు.

ప్రధాని నివాసంగా బిర్లా భవనం
నెహ్రూ తీన్‌మూర్తి: శ్రీ బజాజ్ వివరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 17: గాంధీజీ ...

బిర్లా భవనం
(1వ పేజీ తరువాయి)

...

రాజధానిలో, కోస్తా జిల్లాల్లో బియ్యం ధర తగ్గుదల
— మంత్రి శ్రీ వి. బి. రాజు వెల్లడి

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి) హైదరాబాదు, డిసెంబరు 17:

కోస్తా జిల్లాలలోను, జంటనగరాలలోను బియ్యం ధరలు తగ్గినట్లు సివిల్ సప్లయిలమంత్రి శ్రీ వి. బి. రాజు నేడు విలేకరులకు తెలియజేశారు.

కొత్తపంట మార్కెట్‌లోకి రావడంతో బియ్యం ధరలు, ఆహార ధాన్యాల ధరలు ఇంకా తగ్గుముఖం పట్టగలవనే ఆశాభావాన్ని ఆయన ...

3.5 లక్షల టన్నులు అని కూడా మంత్రి శ్రీ రాజు వివరించారు.

నవంబరు 30 నాటికి రాష్ట్ర గిడ్డంగుల ... 80,000 టన్నులు, ... 2,29,000 ... 11,700 ... 2600 ... 130 ... 110 ... 150 ... 130 ... 23,347 ... 35,000 టన్నులని ...

దక్షిణ రైల్వే
టెండరు నోటీసు

తేదీ 1-2-1969 నుండి ... రు. 17,100/- ... 31-1-1969 ... 12-12-68

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పబ్లిక్ వర్క్సు (ప్రాజెక్టు) డిపార్టుమెంటు
నాగార్జున సాగర్ (ప్రాజెక్టు) కుడి కాలువ)
టెండరు నోటీసు నెం. 14/68-69

... 24-1-1969 ... 4-30 ...

నెం	పని పేరు	ఉరవుడి సొమ్ము	పని పూర్తిచేయు కాలము	టెండరు షెడ్యూలు ఖరీదు
1.	... కి. మీ. 140.14(2) 87-0-401) ...	33,000/-	24 నెలలు	25-75

... 10-1-1969 ... 16-1-1969 ... రు. 50,000/- ...

(సం.) ఎ. వి. రాఘవరాజు,
సూపరింటెండింగ్ ఇంజనీరు,
నాగార్జునసాగర్ ... సర్కిల్, ...

ఆకాశవాణి

తెలుగులో వార్తలు ఉ 7.00, మ. 1-50, రా 7-00 ఇంగ్లీషు వార్తలు. ఉ 6-40 8-00 మ. 1.30, సా 6-00 రా 9-00

గురువారం, డిసెంబరు 19

హైదరాబాద్-ఎ
(405.4 మీటర్లు)

ఉ - 6.30 వందేమాతరం 6.40 భక్తిరంజని 7.15 సంగీత శిక్షణ 7.45 వాద్య సంగీతం 4.55 సూక్తిముక్తావళి 8.30 విజయవాడనుంచి.

మ. 11.45 ఉన్నతపాఠశాలలకు 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 ఎస్. సీతారామశాస్త్రి 1.40 చిత్రపద.

సా -5.55 స్థానిక ప్రకటనలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.25 ముఖ్య ప్రకటనలు 6.30 గ్రామలక్ష్మి 7.15 పురాణ క్షేత్రం 7.30 లలిత సంగీతం .00 మీరు కోరిన పాటలు 8.30 పరిచయము 8.45 జానపద గేయాలు 9.15 వాద్య సంగీతం 10.00 ఎస్. సీతారామశాస్త్రి 10.35 జనగణమన.

హైదరాబాద్ - బి
(333.3 మీటర్లు)

... 322.6 ... 5.55 ... 10.40 ...

(283 మీటర్లు)

... 6.30 ... 6.45 ... 7.00 ... 2.20

... 2.50 సుగమ సంగీత్. - 8.00 ... సంగీత్ 8.25 వాద్యసంగీతం 9.00 చిత్రపట్‌పే 10.00 సితార్ 10.30 జనగణమన.

విజయవాడ
(357.1 మీటర్లు)

ఉ -6.00 వందేమాతరం 6.10 భక్తిరంజని 6.45 సూక్తిముక్తావళి 6.50 పాఠం పటులు 7.15 సంగీత శిక్షణ 7.30 సంస్కృత పాఠం 4.45 సుబద్ధ సంగీత్ 8.30 ఎ. కోటేశ్వరరావు గోటువాద్యం

మ -11.45 ప్రాథమిక పాఠశాలలకు 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 ... 2.01 ...

సా -5.30 ... 5.55 స్థానిక ప్రకటనలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.15 బాలవినోద్ 6.30 చిత్రతరంగిణి 7.15 పంటసీమల 7.45 లలిత సంగీతం 8.00 ... 9.15 లలిత సంగీతం 10.00 ... కోటేశ్వరరావు గోటు వాద్యం 10.35 జనగణమన

మద్రాసు-ఎ
(416.7 మీటర్లు)

ఉ -6.00 వందేమాతరం 7.00 వాద్య సంగీతం ... 7.30 ... 8.45 ... 9.15 ... - 12.15 ... 12.30 ... 1.40 ... -5.30 ... 6.45 ... 8.00 ... 9.30 ... 10.00 ... 11.00 జనగణమన.

కేంద్ర ఉద్యోగుల సమ్మె హక్కును హరించడం జరగదు

లోక్‌సభలో మంత్రి శుక్లా హామీ: సమిష్టి సంప్రదింపుల సంఘాన్ని చట్టబద్ధం చేయనున్నట్లు వెల్లడి

న్యూఢిల్లీ, డిసెంబర్ 17: సమ్మె చేయడానికి ఉద్యోగులకు గల హక్కును ప్రభుత్వం హరించివేయదని దేశీయాంగ సహాయ మంత్రి శ్రీ విద్యాచరణ్ శుక్లా విస్పష్టంగా హామీ యిచ్చిన అనంతరం, నిన్న లోక్‌సభలో అత్యావశ్యక సర్వీసుల నిర్వహణా బిల్లు పరిశీలన ప్రారంభమైంది.

సహాయమంత్రి హామీతో సంతృప్తి చెందని ప్రతిపక్ష సభ్యుల వోటింగ్‌కు పట్టు పట్టగా వారి ప్రతిపాదన 122—41 వోట్ల తేడాతో వీగిపోయింది.

కేంద్ర ప్రభుత్వ సిబ్బందితో వచ్చిన వివాదాల పరిష్కారానికి నెలకొల్పిన సమిష్టి సంప్రదింపుల యంత్రాంగానికి చట్టబద్ధమైన ప్రాతిపదికయిచ్చే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని శ్రీ శుక్లా చెప్పారు.

సెప్టెంబరు 13వ తేదీన రాష్ట్రపతి జారీ చేసిన (సమ్మె నిషేధ) ఆర్డినెన్స్ పట్ల అసమ్మతి తెలుపుతూ అంతకుముందు జనసంఘం సభ్యుడు శ్రీ ఎస్. ఎస్. కొఠారి ప్రతిపాదించిన తీర్మానం 114—38 వోట్ల తేడాతో వీగిపోయింది.

బిల్లును ప్రజాభిప్రాయానికి పంపాలని, బిల్లును పరిశీలన సెలక్టు కమిటీకి పంపాలని, పెక్కుమంది ప్రతిపక్ష సభ్యులు ప్రతిపాదించిన తీర్మానాలు కూడ వోటి వోటుతో తిరస్కరింపబడ్డాయి.

[illegible]

వర్గాలకు సమాధానమిస్తూ, "... స్థితిలో జీవిస్తున్న వారికోసం" పతిపక్షం పోరాడుతున్నదని అన్నారు.

బిల్లులోని రెండవ క్లాజుపై పూర్తిగా చర్చ జరగకముందే బిల్లు క్లాజులవారీ పరిశీలనకు అవరోధం కలిగింది. శ్రీ శ్రీనివాస మిశ్రా (సి. ఎస్. పి.) లేవనెత్తిన పెక్కు అభ్యంతరాల కారణంగా బిల్లుపై చర్చ పక్కదారిపట్టి మరో చర్చగా తయారైంది. అత్యావశ్యక సర్వీసు అనే దాని నిర్వచనం గురించి ఆయన ప్రధానంగా విమర్శ చేశారు.

శ్రీ శుక్లా జవాబిస్తూ, ఒక పరిశ్రమను అత్యావశ్యక పరిశ్రమగా ప్రకటించినప్పుడు 40 రోజుల్లోగా పార్లమెంటు దానిని ఆమోదించవలసివుంటుందని బిల్లులోగల నిబంధనను ఉదహరించారు. బిల్లులోని నిబంధనలు రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు వర్తించవన్నారు.

చిన్న వాల్తేరులో అగ్నిప్రమాదం

విశాఖపట్టణం, డిశంబరు 17: విశాఖపట్టణంలోని చిన్న వాల్తేరులో నిన్న జరిగిన అగ్నిప్రమాదంలో సుమారు 200 యిళ్ళు తగులబడిపోయాయి. ఒకపొయ్యినుంచి నిప్పురవ్వపైకి ఎగరడం ద్వారా ఈ ప్రమాదం జరిగింది. పెద్ద గాలి వీచడంవల్ల మంటలు తీవ్రంగా వ్యాపించాయి. ప్రాణనష్టమేమీ జరుగలేదు.

చెరుకు టన్నుకు రు. 100 ధర

సామర్లకోట, పిఠాపురం ఫ్యాక్టరీల అంగీకారం

విజయవాడ, డిసెంబరు 17: సామర్లకోట చక్కెర ఫ్యాక్టరీ వారు కూడ చెరుకు టన్నుకు రు. 100 వంతున చెల్లించడానికి అంగీకరించారని రాష్ట్ర చెరకు ఉత్పత్తిదారుల సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ మల్లెలపద్మనాభరావు నిన్న తెలిపారు.

ఈ ఫ్యాక్టరీ యజమానులయిన ప్యారీసంస్థ డైరెక్టర్ల బోర్డు అధ్యక్షుడు శ్రీ హెచ్. వి. ఆర్. అయ్యంగారితో తాము బెరివోన్‌లో మాట్లాడగా, పై ధరను ఒకేదఫాగా చెల్లించడానికి అంగీకరించినట్లు శ్రీ పద్మనాభరావు చెప్పారు.

పిఠాపురం ఫ్యాక్టరీ ఉత్పత్తిదార్ల సంఘం తరపున శ్రీ కోటేశ్వరరావు ఆ ఫ్యాక్టరీ యజమానులతో మాట్లాడగా, వారు కూడా రు. 100 చెల్లించడానికి అంగీకరించారని కూడ ఆయన తెలిపారు.

హెచ్చు విలువ పోస్టల్ ఆర్డర్లు

న్యూఢిల్లీ, డిసెంబరు 17: రు 50 ల విలువ వరకు పోస్టల్ ఆర్డర్లను జారీ చేయుటకు ప్రభుత్వానికి అధికారం ఇచ్చే ఇండియన్ పోస్టాఫీసు చట్టం సవరణ బిల్లును కమ్యూనికేషన్ల మంత్రి డాక్టర్ రామసుభగ్‌సింగ్ నిన్న లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ప్రస్తుతం ఇండియన్ పోస్టాఫీసు చట్టం 1898 ప్రకారం కేంద్రం రు. 10 విలువ వరకు మాత్రమే పోస్టల్ ఆర్డరులను జారీ చేసే వీలుంది.

రు.20, రు.30, రు.40, రు.50ల కొత్త పోస్టల్ ఆర్డర్లను జారీ చేయుటకు ప్రభుత్వం సంకల్పించినదని ఫైనాన్షియల్ మెమొరాండంలో తెలియచేయబడింది. కొత్త పోస్టల్ ఆర్డర్లు జారీ చేయుటకు అయ్యే ఖర్చును తక్కువవిలువ పోస్టల్ ఆర్డర్లను అచ్చువేయుటం తగ్గించటం ద్వారా భర్తీ చేయటం జరుగుతుందని కూడా మెమొరాండం తెలియజేస్తున్నది.

పంజాబ్ కాంగ్రెస్ అభ్యర్థుల జాబితా

కేంద్ర సంఘంచే ఖరారు

న్యూఢిల్లీ, డిసెంబరు 17: పంజాబ్‌లో జరిగే మధ్యంతర ఎన్నికలలో [illegible] నిన్న స్థానాలకు తమ పార్టీ అభ్యర్థుల జాబితాను కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల సంఘం నిన్న ఖరారు చేసింది.

[illegible] లోక్‌సభకు జరిగే ఉప ఎన్నికకు తమ పార్టీ అభ్యర్థిగా శ్రీ [illegible] నిర్ణయించింది.

రసగుల్లాలు, ఊరగాయలు

రాజ్యసభలో రసవత్తరంగా చర్చ

న్యూఢిల్లీ, డిసెంబరు 17: రాజ్యసభ నిన్న తొలి 10 నిమిషాలు, రసగుల్లాల గురించి, ఊరగాయపచ్చళ్ల గురించి చర్చ జరిగింది.

విదేశీ ద్రవ్యార్జనకు వాటిని విదేశాలకు ఎగుమతి చేయాలని సభ్యులు సూచించారు.

బెంగాలీల బెంగాలీ మిఠాయిలకు కారణమైన రసగుల్లాలకు దేశంలోనే ఇంకా వ్యాప్తి చేయవలసిన ఆవశ్యకత వున్నదని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ [illegible] అన్నారు.

[illegible] తొలుతనే ఆయన విచారం ప్రకటించారు. "ఇక్కడకు మనకు రసగుల్లాలు రావటంలేదు" అని అన్నారు.

రసగుల్లాలు తయారీకి సంబంధించిన సాంకేతిక పరిజ్ఞానం అందజేయవలసినదిగా, విదేశాలు ప్రతిపాదన ఏదీ చేయలేదని వాణిజ్యశాఖ మంత్రి శ్రీ ఖురేష్ పేర్కొన్నారు. "తీపి పదార్థాలు ఎగుమతి చేసేందుకు భారత్ ఎప్పుడూ సంసిద్ధంగా వుంది. వాటిని తయారుచేసే సాంకేతిక పరిజ్ఞానం ఎగుమతిచేయటం కంటె, మన తీపిపదార్థాలను విదేశాలలో విక్రయించటమే ప్రధానం" అని ఆయన అన్నారు.

రసగుల్లాల చర్చ అయిపోయిన తరువాత ఊరగాయల చర్చ ఆరంభం అయింది.

భారత్‌లో ఊరగాయల తయారీకి విదేశాలనుంచి సహకారం అందించే ప్రతిపాదన ఏమయినా వచ్చిందా అని శ్రీ ఎస్. సి. భార్గవ ప్రశ్నించారు. [illegible] విదేశాలకు సాంకేతిక పరిజ్ఞానం అందజేయాలి, పచ్చళ్లలన్నీ, ఊరగాయలన్నీ విదేశాలలో మంచిమోజు ఉన్నది. అయితే కొన్ని దేశాలు ఆవకాయ దిగుమతిని నిషేధించటం జరిగింది." అని శ్రీ ఖురేష్ పేర్కొన్నారు.

తీపి బండారాల విషయంలో విదేశీ సహకార ప్రతిపాదనలను ప్రోత్సహించవద్దని శ్రీ భాగవత్‌షా ఆజాద్ కోరారు.

శ్రీ రాజనారాయణ్ పలువురాగా రసగుల్లాలను, ఊరగాయలను అభివర్ణించటం మొదలు పెట్టగా సభాధ్యక్షుడు శ్రీ వి.వి. గిరి "మనకు రసగుల్లాలు, ఊరగాయలు చాలా లాగవు" అని అంటూ చర్చను ముగింపు చేశారు.

బొంబాయిలో పోలీసులకు, ప్రదర్శకులకు పోరాటం

గుడిసెల నిర్మూలనకు వ్యతిరేకంగా ప్రదర్శన: అనేకమందికి గాయాలు: 17 గురి అరెస్టు

బొంబాయి, డిసెంబర్ 17: బొంబాయి లోను, పట్టణం చుట్టు ప్రక్కల గల సుమారు 18 వేల గుడిసెలను నిర్మూలించి, వాటిని దూరంగా ఉన్న శివారు ప్రాంతాలకు తరలించాలని మహారాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి నిరసనగా గుడిసెలలో నివసించే సుమారు ఐదువేల మంది నిన్న సాయంకాలం పెద్ద ప్రదర్శన జరిపారు.

బొంబాయి మధ్యలోగల బొంబాయి విశ్వవిద్యాలయం వద్ద గల పోలీసుల శ్రేణులను ఛేదించుకొని వెళ్లకుండా ప్రదర్శకులను నిరోధించటం ద్వారా పోలీసులకు, ప్రదర్శకులకు మధ్య ఇరవై నిమిషాలపాటు తీవ్ర పోరాటం జరిగింది.

పట్టణంలోని హార్నబీ రోడ్ వద్ద జరిగిన సంఘర్షణలో పిల్లలు, స్త్రీలు సహా అనేకమంది గాయపడ్డారు.

ప్రదర్శకులు అట్టలు పట్టుకొని నినాదాలు చేస్తూ ఊరేగింపు జరిపారు. వారు పోలీసులపై రాళ్ళు, జోళ్ళు విసిరారు. కాని ప్రత్యేక పోలీసుదళం వచ్చి బాష్పవాయువు గోళాలను పేల్చడంతో ప్రదర్శకులు పారిపోయారు.

[illegible]

ఈ సందర్భంగా రాత్రి వరకు 17 మందిని అరెస్టు చేశారు.

[illegible] వచ్చారు. [illegible] కూడా గాయాలు తగిలాయి.

ఆదివిష్ణుకు గుంటూరులో సన్మానం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, డిసెంబర్ 17: ప్రముఖ నాటక, కథారచయిత శ్రీ ఆదివిష్ణుకు మొన్న సాయంత్రం ఇక్కడ శ్రీ ఏకాదండయ్య పంతులు హాలులో స్థానిక శ్రీ వేంకటేశ్వర కళా నికేతన్ వారి ఆధ్వర్యాన సన్మానం జరిగింది. సభకు ఆది ట్యుటోరియల్ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ సి. వి. ఎస్. ధన్ అధ్యక్షత వహించారు. శ్రీ ఎం. వి. ఎల్. నరసింహారావు స్వాగతం చెప్పారు.

[illegible]

నాగర్‌కోయిల్ ఎన్నికలో 7 గురి పోటీ

నాగర్‌కోయిల్, డిసెంబరు 16: నాగర్‌కోయిల్ [illegible] జరుగనున్న ఉపఎన్నికలో [illegible] అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. అభ్యర్థిత్వాల ఉపసంహరణ గడువు నిన్నటితో ముగిసింది.

పోటీదారుల పేర్లు యివి: శ్రీ కామరాజ్, శ్రీ ఎం. ఎం. అలీ, (అఖిలపక్ష కమ్యూనిస్టు), డాక్టర్ మత్తియాస్, (డి. ఎం. కె.) మద్దతుతో స్వతంత్ర పార్టీ ఇండిపెండెంటుగా నిలబెట్టిన అభ్యర్థి, శ్రీ పి. పఠానియస (సంస్థకర్త), శ్రీయుతులు జి. రామస్వామినాడార్, ఎల్. రాజగోపాలాచారి, టి. వి. అంగనాచెట్టియార్, (ఇండిపెండెంట్లు).

శ్రీ వెనియామిన్ (కాం) మృతివల్ల జరుగుతున్న ఈ ఉపఎన్నిక జనవరి 8 న జరుగుతుంది.

చెరకుధర నిర్ణయం, చక్కెర సప్లయిలు

—కాంగ్రెస్ పార్టీలో విమర్శలు

న్యూఢిల్లీ, డిసెంబరు 17: కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యవర్గం నిన్న చెరకు, పత్తి ధరల నిర్ణయాల సమస్యలను చర్చించి పార్టీ సీనియర్ సభ్యులతో రెండు ఉపసంఘాలను నియమించింది. చెరకు, పత్తి ధరలను "పంటా [illegible]" [illegible] ఉపసంఘాల నివేదికలు రెండు రోజులలో కార్యవర్గానికి సమర్పించాలని నిర్ణయించారు.

చెరకు ధర నిర్ణయ సమస్యను పరిశీలించడానికి నియమించిన కమిటీకి వ్యవసాయమంత్రి శ్రీ జగ్జీవన్‌రాం అధ్యక్షుడుగాను, శ్రీ ఎస్. ఆర్. దేశ్‌ముఖ్ కార్యదర్శిగాను, శ్రీ ఎ. పి. జైయిన్ శ్రీ విభూతిమిశ్రా కె. ఎస్. పాండే, శ్రీ రాజేసింగ్, శ్రీ సుచేతకృపలానీ సభ్యులుగా వున్నారు.

పత్తి ధరల నిర్ణయ సంఘానికి అధ్యక్షులు వాణిజ్యమంత్రి శ్రీ దినేశ్‌సింగ్. కార్యదర్శి శ్రీ ఎస్. ఆర్. దేశ్‌ముఖ్, శ్రీయుతులు టి. ఎస్. డెల్లన్, సి. ఎం. కేదారియా, ఎ. జి. కులకర్ణి, ఎస్. డి. పాటిల్, శ్రీమతి శారదా ముఖర్జీ, ఎం. సుబ్బయ్య సభ్యులు.

చెరకు, పత్తి ధరల నిర్ణయ సమస్యపై శ్రీ శివాజీరావు దేశ్‌ముఖ్ ఒక నివేదికను [illegible] లెవీగా తీసుకొనే చక్కెర శాతాన్ని 70 నుంచి 60 కి తగ్గించాలని చక్కెర పరిశ్రామికులు కోరుతున్నారని వివరించారు.

శ్రీ విభూతిమిశ్రా కంట్రోలు వున్నా లేకపోయినా, చెరకు ధర మాత్రం క్వింటాలుకు రు. 10 లు చొప్పున నిర్ణయించి తీరాలన్నారు.

శ్రీమతి తారకేశ్వరీసిన్హా, ప్రభుత్వం మీద చక్కెర పరిశ్రామికుల వత్తిడి హెచ్చుగా వుందని చెరకు ఆడటం ఇంకా ప్రారంభించలేదని, చెరకు పంట యిబ్బడి ముబ్బడి అయినా ఫ్యాక్టరీలు తక్కువ చెల్లిస్తున్నవని, ఈ సమస్యపై ప్రతిష్టంభనను ఏదో విధంగా ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు.

[illegible] వ్యవసాయమంత్రి శ్రీ అన్నాసాహెబ్ [illegible] ఈ వ్యవహారంలో రాజకీయాలు కనిపించడం శోచనీయమన్నారు. ధరల నిర్ణయ సమస్యనుంచి రాజకీయాలను దూరంగా వుంచాలన్నారు. గత ఏడాది యు. పి. బీహారులలో క్వింటాల్‌కు రు. 16 నుంచి రు. 18 లు చెల్లించినవారు ఈ ఏడాది రు. 10 లు కూడా చెల్లించనివారు [illegible] చక్కెరను స్వేచ్ఛగా అమ్ముకోవటానికి [illegible] తెలియజేశారు. పేదలకు హెచ్చుధరలు అందుబాటు కావటమనేది సమర్థనీయం కాదన్నారు.

ఒకే ఏజన్సీ క్రింద రోడ్ల నిర్వహణ

ప్రభుత్వం యోచిస్తున్నట్లు జె. వి. వెల్లడి: నూతక్కి హైస్కూల్ భవన ప్రారంభం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

నూతక్కి, డిసెంబర్ 17: మంగళగిరి సమితి నూతక్కి గ్రామంలో శ్రీ [illegible] జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల నూతన భవనాన్ని రాష్ట్ర రహదార్లశాఖ మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు నిన్న ఉదయం ఇక్కడ ప్రారంభోత్సవం చేశారు. రాష్ట్రంలో రోడ్ల నిర్వహణ అంతా ఒకే ఏజన్సీ క్రింద వుండాలని శ్రీ నరసింగరావు సూచించారు.

నూతక్కి పంచాయతీ తరపున శ్రీ కన్నం లక్ష్మారెడ్డి మంత్రి శ్రీ నరసింగరావుకు సన్మానపత్రం సమర్పించారు. సభకు శాసనసభ్యుడు శ్రీ తులాబందుల నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. కలెక్టర్ శ్రీ ఎం. [illegible]

[illegible]

పొడైన వంతెనలన్నిటికీ 4వ ప్రణాళికలో మరమ్మతులు

నల్లమడవాగుపై వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తూ మంత్రి జె. వి. వెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, డిసెంబర్ 17: ఇక్కడికి 19 మైళ్ళలో గల మద్రాసు రోడ్డుపై [illegible]

[illegible]

10, 11 జిల్లాలలో పనిని వెంటనే చేపట్టాలని కోరారు.

[illegible]

ఫాయుబర్ [illegible] పరీక్ష ఫలితాలు

[illegible]

[illegible] అసిస్టెంట్ల పరీక్ష

[illegible]

[illegible] అసిస్టెంట్ల పరీక్షలో కృతార్థులు

[illegible]

(మిగతా 6వ కాలంలో)

[illegible]

గంటల పంచాంగం

శ్రీ కీలకనామ సం. మార్గశిర్ష బ. త్రయోదశి
1968 సం. డిసెంబరు 18 బుధవారం బహుళ త్రయోదశి: ఉ. 7.20, చతుర్దశి: తె. 3.43 అనూరాధ: ఉ. 7.54 వర్జ్యం: రా. 12.46 మొదలు 2.9 వరకు.
1968 సం. డిసెంబరు 19: గురువారం గురు: అమావాస్య: రా. 11.49, జ్యేష్ఠ: ప. 4.46 వర్జ్యం: రా 11.43 మొదలు 1.07 వరకు.



ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథములకెల్లన్
(మహాభారతము)

శ్రీ కీలకనామ సం. మార్గశిర్ష బ. త్రయోదశి బుధవారం


కాంగ్రెస్ పార్టీ: క్రమశిక్షణ

కాంగ్రెసుపార్టీలో క్రమశిక్షణను గురించి ఇప్పుడు అధికమైన తీవ్రతతో చెప్పబడుతూ ఉన్న మాటలు వినవస్తున్నాయి ముఖ్యంగా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప ఇటీవల బెంగుళూరులో ఈ విషయం గురించి చాలా గట్టిగా మాట్లాడారు. ఆ మాటలు చెప్పేముందు ఆయన ఆ క్రమశిక్షణ అంటే ఏమిటో, దాని పద్ధతి ఏమిటో గూడా విస్పష్టంగా వివరించి ఉంటే సామాన్యులకు గూడా దాని సంగతి సందర్భాలు అర్థం చేసుకునేందుకు వీలు కలిగేది. కాని అట్లా చేయకపోవడం చేత ఆ క్రమశిక్షణ అన్నమాట వేదాంతంలోని బ్రహ్మపదార్థం వలెనే అచింత్యాది లక్షణాలు కలదిగా పరిణమిస్తున్నది.

కాంగ్రెసు సిద్ధాంతాలను కాదని నడవడం క్రమశిక్షణా రాహిత్యం అయితే, కాంగ్రెసులో ఇది అగ్రనాయకుల దగ్గర నుంచి చిన్నకారు గ్రామ నాయకుల దాకా వ్యాపించి ఉంది. అట్లా నాయకులను కాదనడమే క్రమశిక్షణకు భంగం కలిగించడం అంటే అది పార్టీని చైతన్యం లేని రాయిలాగా తయారు చేయడంగా తయారు అయిపోతుంది. అందువల్లనే ఇప్పుడు కాంగ్రెసు వారు ఎవరు క్రమశిక్షణ అంటూ మాట్లాడినా, ఆ మాటను నిర్వ...

...ప్రస్తుత దశలో సమస్యలకు ఏదో ఒక పరిష్కారం లభించాలి... మొత్తం పార్టీని వదిలిపెట్టినవారి మీద గూడా కాంగ్రెసు అగ్రనాయకత్వం, కేంద్ర పార్లమెంటరీ బోర్డు అనే రూపంలో చర్యను తీసుకోని ఉంటోంది. అట్లా చేయని కారణంగా పార్టీలో క్రమశిక్షణను సంరక్షించే సందర్భంలో గూడా కొన్ని బద్ధాలు, కొన్ని అపవాదులు ఉన్నట్లు అర్థం చేసుకోవలసిన పరిస్థితి ఏర్పడిపోయింది. పైగా కాంగ్రెసువారు ఇప్పుడు ఆ హర్యానాలో పార్టీ నుంచి పోయారు అని ముందు చెప్పి ఉన్న వారిని గూడా వెనక్కు రాబట్టడానికి ప్రయత్నాలు సాగిస్తున్నారు. అప్పుడు ఈ క్రమశిక్షణ విషయం ఏమైనట్లు? పార్టీ నుంచి వెళ్ళిపోయామని అన్న వారిని గురించి ప్రాతినిధ్య పద్ధతిలో ప్రాకులాడటం గూడా క్రమశిక్షణలో భాగం ఏమో తెలియదు.

ఒక విధంగా చూస్తే ఇప్పుడు కాంగ్రెసువారు క్రమశిక్షణను గురించి కన్నా, కాంగ్రెసు పార్టీని స్వస్థమార్గంలో పెట్టుకోవడాన్ని గురించి ఆలోచించుకోవలసిన అవసరం కనిపిస్తున్నది. అంటే అర్థం ఇది కాంగ్రెసు ఇంకా ఉద్యమం పద్ధతిలోనే ఉంటున్నది గాని రాజకీయ పక్షం పద్ధతిలో పడలేదు. మొన్న నాల్గవ పార్లమెంటుకు జరిగిన ఎన్నికల అనంతరం అయినా కాంగ్రెసు నాయకులు ఈ రకమైన ఆలోచనకు దిగి ఉండవలసింది. కాని ఆ నాయకత్వంలో పూర్వ వాసనలు బలియమై నూతన చింతన ప్రాదుర్భావం చెందడం లేదు. అందువల్ల నేవారు ఆ కాంగ్రెసు సంస్థయొక్క యదార్థస్థితిని గుర్తెరగలేక, అందులోని సరి స్థితితో సంబంధం లేని, ఆ సరి స్థితికి దూరమైన ఆలోచనలు చేస్తున్నారు. పార్టీలో ఉన్న వాస్తవస్థితికిన్నీ, నాయకుల ఆలోచనలకున్నూ లగింపు కుదరడం లేదు. అందువల్లనే కాంగ్రెసులో "క్రమశిక్షణాదికాలు" కరువు అవుతున్నాయి. కాంగ్రెసు గనుక, ఒక రాజకీయ పక్షంగా రూపు కట్టినట్లయితే, అందులో బలమైన కట్టుదిట్టాలు ఏర్పడి, అప్పుడు ఒక క్రమశిక్షణ...



నెల్లూరులో దొడ్ల సుబ్బారెడ్డి ప్రభుత్వ పెంటర్స్పెషల్ ఆస్పత్రి భవనం

మైసూరు ముఖ్యమంత్రి ప్రారంభిస్తున్న

నెల్లూరులో దొడ్ల సుబ్బారెడ్డి ప్రభుత్వ వైద్యాలయం

నెల్లూరు, డిసెంబరు 17: నెల్లూరులోని ప్రభుత్వ వైద్యాలయానికి 100 సంవత్సరాలకుపైగా చరిత్ర వుంది.

... 1844 లో ఈ వైద్యాలయం ప్రారంభించబడింది ... 1850 లో ... 1971 ... 1920 ...

4. ... ప్రారంభం.
5. దంత చికిత్సా విభాగం.
6. ... చికిత్సా విభాగం.
7. ... ప్రారంభం.
8. ... విభాగం ప్రారంభం.
9. ఇ. ఎన్. టి. ఎం. ప్రారంభం.
10. నెల్లూరులోని ... ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం.
11. ...

... 1960 లో ప్రభుత్వం ... 1961 ...

... మొత్తం 220 ... 10000 ... 3.12 ...

దొడ్ల సుబ్బారెడ్డిదాతృత్వం

... 1937 ... 1938 ... 36000 ... 1940 ... 11,721 ... 1941 ... 86 ... 27 ...

పడకల సంఖ్య పెంపు

1951 ... 86 నుండి 120 కి పెంచారు.
1953 ...
10 ...
12 ...
1955 ... 1959 ... 27 ... 1957 ... 180 ...

రెండవ ప్రణాళికలో అభివృద్ధి పథకాలు

...
1. 25 మంది ...
2. 40 మంది ...
3. ... విభాగం

ఆస్పత్రి భవనంలో విభాగాలు

... 31.62 ... 52200 ... 55700 ... 3100 ... 1,11,000 ...

భవనం ముందుభాగంలో అవుట్ పేషెంట్స్ చికిత్సా విభాగం, శస్త్రచికిత్సా విభాగాలు, కార్యాలయం వుంటాయి. వెనకభాగంలో ఇన్ పేషెంట్స్ చికిత్సకు పడకలు వున్నాయి. క్రింది విభాగంలో 87 పడకలున్న జనరల్ వార్డులు, మూడిటి ...

(మిగతా 8వ కాలంలో)

కేంద్ర ప్రభుత్వానికి ఆంధ్ర ప్రదేశ్ అప్పులు చెల్లింపు

గడువు పెంచడానికి కేంద్రం అంగీకారం

రాజ్యసభలో శ్రీ మొరార్జీ ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 17:

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఈ ఏడాది కేంద్ర ప్రభుత్వానికి చెల్లించవలసిన మొత్తం 7.4 కోట్ల రూపాయల మొత్తాన్ని ... చెల్లించడానికి, గడువును పెంచడానికి కేంద్రం అంగీకరించింది.

... 7.4 ...

గవర్నర్ పేటలో అగ్ని ప్రమాదం

... 11 ...

ఈ అగ్ని ప్రమాదంలో ...

లేఖలు

...

దక్షిణ్ మున్సిపల్ సెల్షన్

అంధ్రప్రదేశ్ ...

(కొత్త కాలం తరువాయి)

...

దినఫలం

...మేషరాశివారు: డిసెంబరు 18 బుధవారం ... 7—29 వరకు ... 7—54 వరకు ... 19 గురువారం ... 4—46 ...

18-12-1968 బుధవారం
... 1890 ... 27

మేషం
...

వృషభం
...

మిథునం
...

కర్కాటకం
వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ...

సింహం
...

కన్య
...

తుల
...

వృశ్చికం
...

ధనుస్సు
...

మకరం
...

కుంభం
...

మీనం
...

టూకీ ధరం 86

ఎడ్ కార్వెర్

రచన: శ్రీ హారీ బిషప్



డిల్లాన్:—సరే. ఈ సంగతి చెప్పావు. ...

ఎడ్ కార్వెర్:—అది సరే కాని, ఆ ఉత్తరం ... అది ఎక్కడ వుంది? ...

... తలుపు ...
మిస్టర్, ఆ ఉత్తరం ఏదో నీవు నాకు చూపిస్తే ...

విదేశీ బ్యాంకులలో ప్రభుత్వ ఉద్యోగుల అక్కౌంట్లపై దర్యాప్తు

లోక్‌సభలో శ్రీ కె. ఎల్. గుప్తా సూచనకు మొరార్జీ తిరస్కృతి

న్యూఢిల్లీ, డిసెంబరు 17: ప్రస్తుతం పదవులలో ఉంటున్న ప్రభుత్వ ఉద్యోగులు, పదవీ విరమణ చేసిన ప్రభుత్వ ఉద్యోగులకు విదేశీ బ్యాంకులలో ఉన్న అకౌంట్లపై సమగ్ర దర్యాప్తు జరిపించాలన్న సూచనను లోక్‌సభలో నేడు ఉపప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ త్రోసిపుచ్చారు.

విదేశాలలోని బ్యాంకులలో నిర్వహించబడుతున్న 1220 అకౌంట్ల గురించి ఏ విధమైన దర్యాప్తు జరిపేలో తమకు అవగాహన కావటం లేదు అని శ్రీ కె. ఎల్. గుప్తాతో శ్రీ దేశాయ్ అన్నారు.

ఈ ప్రభుత్వ ఉద్యోగులలో కొందరి ఆదాయాలకు సంబంధించిన ఆధారాల గురించి ఫిర్యాదులు ఉండటం చేత ఈ విధమైన దర్యాప్తు కోరుతున్నామని శ్రీ గుప్తా పేర్కొన్నారు.

ఏ ప్రభుత్వ ఉద్యోగి అయినా అవినీతి మార్గంలో ధనం సంపాదించినట్లు సభ్యుడు సమాచారం అందజేయగలిగితే, తప్పక దర్యాప్తు చేయగలమని శ్రీ దేశాయ్ చెప్పారు. "అయితే అటువంటి డబ్బును వక్రమమైన వ్యాయసమ్మతమైన అకౌంటులో ఉంచుతారు అని సభ్యుడు అనుకొంటున్నారా?" అని శ్రీ దేశాయ్ ప్రశ్నించారు. ఉపప్రధాని తమ "అసమర్థత" కారణంగా రాజీనామా చేయాలని శ్రీ గుప్తా పేర్కొనగా సభలో కొంతసేపు గందరగోళం జరిగింది.

ప్రభుత్వ ఆసుపత్రి ఉద్యోగుల సంఘం

నూజివీడులో ప్రారంభం

విజయవాడ, డిసెంబరు 17— నూజివీడులోని ప్రభుత్వ ఆసుపత్రి ఉద్యోగుల సమావేశంలో రాష్ట్ర మెడికల్ సబార్డినేట్ సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ కుందేటి ఆంజనేయులు అధ్యక్షత వహించి వైద్య సిబ్బంది ఇబ్బందులను సంఘం ఆవశ్యకతను వివరించారు.

అనంతరం జరిగిన ఎన్నికలలో శ్రీయుతులు కె. ప్రకాశరావు (అధ్యక్షులు) బి. రాజారావు (కార్యదర్శి) సయ్యద్ ఖాదర్ (సంయుక్త కార్యదర్శి), కుమారి సరోజ (కోశాధికారి), ఎన్నుకోబడ్డారు.

శ్రీయుతులు కె. నరసింహారావు, వి. వి. రామానుజం, ఆర్. ఎం. టిబెకన్ గారలు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు.

ఆంధ్రప్రదేశ్ మెడికల్ సబార్డినేట్ సంఘ శాఖగా యీ నూజివీడు సంఘం వ్యవహరించటానికి తీర్మానించింది.

శ్రీ బి. రాజారావు వందన సమర్పణ చేశారు.

ఆయుర్వేద వైద్యులకు స్వల్పకాల శిక్షణ

ఏజెన్సీ ప్రాంతంలో ఉగ్రవాదుల చర్యలు

...క్రించుకోవడానికి అవకాశం ఉండగా దుష్కృత్య చర్యలకు ఉగ్రవాదులు పురికొల్పడం చూస్తే, ఏజెన్సీ ఏరియా మరొక నక్సల్‌బరీ కానున్నదా అని అని వినవస్తున్నదని శ్రీ నరసింహారావు అన్నారు.

ప్రత్యేకాహ్వానితులుగా శ్రీ కొమరగిరి కృష్ణమోహనరావు విచ్చేశారు.

జిల్లా సంఘటన కార్యదర్శి శ్రీ పి.పి. వెంకటాచారి కూడా పాల్గొన్నారు.

డాక్టర్ కె. నారాయణసెట్టి వందన సమర్పణ చేశారు.

రాష్ట్ర వార్తలు

నేటి పరిస్థితులలో గాంధీమార్గమే శరణ్యం

మంత్రి పి వి నరసింహారావు ఉద్ఘాటన

విజయవాడ, డిసెంబరు 17: గాంధీయ మార్గం నేటి పరిస్థితులలో ఎలా అనుసరణీయమో ప్రపంచములోని తత్వవేత్తలంతా ఆలోచిస్తున్నారని, గాంధీ శతజయంతికి వచ్చే అక్టోబరు 2వ తేదిన పారిస్‌లో జరిగే ప్రపంచ తత్వవేత్తలంతా చర్చించి ఒక రూపాన్ని యివ్వనున్నారని, దీనిని ప్రచారం చేయటానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని విద్యాశాఖామంత్రి శ్రీ పి. వి. నరసింహారావు అవని గడ్డలో గాంధి శాశ్వత చిహ్నంగా నిర్మాణమగుచున్న గాంధి క్షేత్రములో శ్రీ కంటంనేని వెంకటాయులు బ్లాకుకు శంకుస్థాపనచేస్తూ అన్నారు.

సభకు శ్రీ కొల్లూరు కోటేశ్వరరావు ఎం. ఎల్. సి. అధ్యక్షత వహించారు. విద్యాలయములలో విద్యార్థులకు గాంధి మార్గాన్ని గురించి వివరించాలన్నారు.

కృష్ణా జిల్లాపరిషత్ అధ్యక్షులు శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు మాట్లాడుతూ, గాంధి శతజయంతి చిహ్నంగా గాంధీ క్షేత్రాన్ని సత్వరంగా నిర్మాణము చేస్తున్నందులకు సేవాసమితిని అభినందించారు. అధ్యక్షులు శ్రీ మండలి వెంకట కృష్ణారావు మాట్లాడుతూ గాంధి క్షేత్రములో యిప్పటికి రెండు భవనాలు పూర్తి అయినాయని, ఇంకా...

తూర్పు గోదావరి జిల్లా కాంగ్రెసు

నూతన కార్యవర్గం

కాకినాడ, డిసెంబరు 17: తూర్పు గోదావరి జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పుంపపు సత్యనారాయణమూర్తి, ఎం. ఎల్. ఏ., జిల్లా కాంగ్రెసు కార్యవర్గం సభ్యులుగా ఈ దిగువ వారిని నియమించారు —

ఉపాధ్యక్షులు: శ్రీ పంతం ప్రసాదరావు, శ్రీ రేమెళ్ల తిరుపతిరావు, శ్రీ రుద్రరాజు భీమరాజు.

కార్యదర్శులు: శ్రీ పిల్లారి రామకృష్ణ చౌదరి, ఎం. ఎల్. ఏ., శ్రీ పళ్లా వెంకట్రావు, శ్రీ వేగేశన అప్పల నరసింహరాజు.

సభ్యులు —శ్రీయుతులు పినుముల బాపిరాజు, కోసూరి రామకృష్ణంరాజు, ఎస్. ఆర్. వి. వి. కృష్ణంరాజు, ఎం. ఎల్. ఏ., వత్సవాయి సోమరాజు, పంతం దొరయ్య, నీరుకొండ సత్యనారాయణమూర్తి, యాళ్ల సూర్యనారాయణమూర్తి, ఎం. ఎల్. ఏ., ఉండవిల్లి. వి. లక్ష్మీపతిరావు, బలుసు సర్వారాయుడు, మూరిస బలరామకృష్ణ, గంటు రామగోపాలం, పడాల రామిరెడ్డి, పేరిచర్ల సుబ్బరాజు, మేడూరి సత్యనారాయణ, పిలేటు పద్మరాజు, బందారు వెంకటప్పారావు, కొవ్విడి ధర్మరాజు, పూసర్ల జ్ఞానభూషణంగార్లు,

ప్రత్యేకాహ్వానితులు: సమితి కాంగ్రెసు అధ్యక్షులు, పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు, శ్రీయుతులు సుస్న నారాయణరావు, నడింపల్లి రామభద్రరాజు, ఎస్. బి. పి. పట్టాభిరామారావు, ఎస్. బి. పి. బి. కె. సత్యనారాయణ, పట్నసూటు పట్టాభిరామన్న, ...

గుంటూరు ఆయుర్వేద కళాశాల

మంత్రి ప్రకటనపై విమర్శ

పాలకొల్లు పట్టణ భారత సేవక సమాజ్

గుంటూరులో ప్రభుత్వ ఉద్యోగులకు భవనాలు

నాగార్జున జిల్లా ఏర్పాటు

శ్రీ పిసపాటికి సన్మానం

ఎ. పి. ఎన్ సి., ఎ. హెచ్. పరీక్షా ఫలితాలు

హైదరాబాదు, డిసెంబరు 17: ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు 1968 అక్టోబరులో జరిపిన బి. వి. ఎస్. సి., ఎ.హెచ్.పరీక్షలలో ఈ క్రింది రిజిస్టర్ నంబర్లుగల అభ్యర్థులు ఉత్తీర్ణులయ్యారు. రాజేంద్రనగర్‌లోని వెటర్నరీ కళాశాలలో ఈ పరీక్షలు జరిగాయి.)

బి. వి. ఎస్.సి.,ఎ హెచ్. iii సంవత్సరం. 4 అభ్యర్థి ఉత్తీర్ణులయ్యారు. 11 నుంచి 19 వరకుగల అభ్యర్థులు పరీక్షను పూర్తి చేశారు.

ఈ క్రింది నంబర్లువారు బ్రాకెట్లో పేర్కొనబడిన సబ్జెక్టులలో ఉత్తీర్ణులయినారు:

1 (IV V, VII): 2. (III, VI, VII); 3. (VI; VII); 5. (II V, VI, VII), 6. (IV, V, VII) 7. (V, VII); 8. (II); 9. II, IV); 10. (I).

సబ్జెక్టుల వివరాలు: (I) పాథాలజీ పార్టు I; (II) బాక్టీరియాలజీ పార్టు 2, (III) పారసైటాలజీ, (IV) ఆనిమల్ న్యూట్రిషన్, (V) డైరీ సైన్సు, (VI) మెడిసిన్, క్లినికల్, (VII) సర్జరీ, జనరల్.

బి. వి. ఎస్‌సి, ఎ. హెచ్. 4వ సంవత్సరం పరీక్షలో రెండవ డివిజన్‌లో ఈ క్రింది వారు ఉత్తీర్ణులయ్యారు:

నం. 21 నుంచి 27, 31 నుంచి 33, 35 నుంచి 40, 43 నుంచి 45, 47 నుంచి 52.

ఈ క్రింది నంబర్లవారు ఆ నంబర్ల కెదురుగా బ్రాకెట్లలో పేర్కొన్న సబ్జెక్టులలో ఉత్తీర్ణులయ్యారు. 20 (i, ii, iii iv v); 28 (i, ii, iii, vi) 29 i, ii, iv, v; 30 (i, ii iv, v); 34 (i, ii, iv, v, vi); 41 (i, ii, iv, vi) సబ్జెక్టు వివరాలు i—క్లినికల్ మెడిసిన్ (టాక్సికాలజీ సహా), ii—ప్రివెంటివ్ మెడిసిన్, iii—సర్జరీ, ఆబ్స్టెట్రిక్స్, iv—ఆబ్స్టెట్రిక్స్, గైనకాలజీ, v—ఆనిమల్ జెనెటిక్స్ బ్రీడింగ్ vi—గుడ్‌హజ్.

పాలకోడేటి సూర్య ప్రకాశరావు ఉపవాస దీక్ష

కృష్ణా జిల్లాలో కాంగ్రెసు సభ్యత్వం

కొత్తూరు-హరిహర్ రైలుమార్గం సర్వే

వచ్చే ఏడాది ప్రారంభం: పూనాచా వెల్లడి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

న్యూఢిల్లీ, డిసెంబరు 17: ఆంధ్రప్రదేశ్‌లోని రాయదుర్గంనుంచి మైసూరులోని చిత్రదుర్గానికి కొత్త రైలుమార్గం నిర్మించాలని తమ మంత్రిత్వశాఖకు విజ్ఞాపనలు అందాయని రైల్వేశాఖామంత్రి శ్రీ సి. ఎం. పూనాచా నిన్న రాజ్యసభలో ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ నందా నారాయణప్ప ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

కొత్తూరు హరిహర్ రైలుమార్గాన్నిగాని, లేదా యశ్వంతనగర్, చిత్రదుర్గాల మధ్య ప్రత్యామ్నాయ రైలు మార్గాన్నిగాని నిర్మించడానికి గల అవకాశాల గురించి వచ్చే ఏడాది సర్వే జరుపదలచినట్లు మంత్రి తెలిపారు. రాయదుర్గ చిత్ర దుర్గమార్గానికి ఇది ప్రత్యామ్నాయ ప్రతిపాదనలని ఆయన చెప్పారు,

అనంతపురం రైల్వే స్టేషన్‌వద్ద ఓవర్ బ్రిడ్జి నిర్మాణం సమయంలో రాకపోకలకు తెరచిన తాత్కాలిక లెవెల్ క్రాసింగ్‌ను అలాగే వుంచివేయాలని అనంతపురం పురపాలక సంఘం కోరినదని చెప్పారు.

ఓవర్ బ్రిడ్జిపై రాకపోకలు ప్రారంభమైన వెంటనే ఈ లెవెల్ క్రాసింగ్‌ను మూసివేయదలచినట్లు ఆయన చెప్పారు. వంతెనపై ...

పశ్చిమ గోదావరి కర్షక సమాజం

నూతన కార్యవర్గం ఎన్నిక


తాడేపల్లిగూడెం, డిసెంబరు 17: తాడేపల్లి గూడెంలో జరిగిన పశ్చిమ గోదావరి జిల్లా కర్షక సమాజం సర్వసభ్య సమావేశం శ్రీ తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తిని అధ్యక్షునిగా ఎన్నుకొని నూతన కార్యవర్గమును నియమించుటకు యిచ్చిన అధికారాన్ని పురస్కరించుకొని అధ్యక్షులైన శ్రీ తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి ఈ క్రింది కార్యవర్గమును ఏర్పాటు చేశారు.

నూతన కార్యవర్గము:— అధ్యక్షులు: శ్రీ తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి—పిప్పర, ఉపాధ్యక్షులు: శ్రీ వట్టి వెంకట విజయరంగ పార్థసారథి—పూళ్ళ, శ్రీ గొట్టుముక్కల రామచంద్రరాజు — భీమవరం, శ్రీ గుడిమెట్ల వరహాలురెడ్డి – అరవల్లి, (వయా) అత్తిలి, ప్రధాన కార్యదర్శులు: శ్రీ కలిదిండి సత్యనారాయణరాజు — అత్తిలి, శ్రీ నెక్కంటి వెంకట జనార్దనరావు—నడిపూడి, సహాయ కార్యదర్శులు: శ్రీ తంగిరాల కృష్ణానంద తిలక్—ఇరగవరం, శ్రీ జి. వెంక...

...దిండి అంబరి సిద్ధయ్య—పెద్దపాడు (వయా) ఏలూరు, ... విస్సాకోడేరు, ... బుట్టాయగూడెం (వయా) జంగారెడ్డిగూడెం, ... విశ్వనాథరెడ్డి — పోలవరం, ... వైన ... — నరసాపురం, ఎ. ఎస్. ఆర్. కృష్ణ — పేదవేగి (వయా) ఏలూరు, రాజా రాఘవరాజు సూర్యనారాయణరాజు — జీలకర్ర గూడెం (వయా) ఏలూరు, వేగుంట దశరథరామయ్య—పెదపాడు, మనుబోలు వెంకట నారాయణ — ధర్మాజీగూడెం, భోగరాజు పేరరాజు— గుండుగొలను, కొట్ల వెంకట శేషయ్య—తూర్పు లాకు (వయా) నర్సాపురం, కార్యవర్గ సభ్యులు:— శ్రీయుతులు కుంటముక్కల సీతభద్రరావు— మలకపల్లి(వయా) నిడదవోలు, కంటమని శ్రీనివాసరావు—అనంతపల్లి, బోయపాటిజనవరాజు—ప్రకాశరావుపాలెం, దంతులూరి రామరాజు—కోపల్లె(వయా) భీమవరం, నామ వెంకట్రామయ్య — భీమవరం, ఇందుకూరి రామకృష్ణంరాజు—పిప్పర, జవ్వాది శ్రీరంగనాయకులు— పెనుగొండ, గోరింట వెంకట శివరామరాజు—అలంపురం, పోతుల పుల్లారెడ్డి—గోపాలపురం (వయా) కొవ్వూరు.

గోదావరి రైలు బోల్తా

బాదామి సమీపంలో సంఘటన



వరద నిరోధానికి రు. 400 కోట్ల పథకం

నాల్గవ ప్రణాళికలో సిద్ధంచేసినట్లు రాజ్యసభలో డాక్టర్ కె. ఎల్. రావు వెల్లడి

న్యూఢిల్లీ, డిసెంబరు 17 : వరద ప్రమాదాన్ని గురించి ముందుగా తెలుసుకొని హెచ్చరికలు చేసేందుకు దేశంలోని వివిధ ప్రాంతాలలో అరుహైర్ రెస్ కేంద్రాలను నెలకొల్పడం జరుగుతుందని కేంద్ర నీటి పారుదల, విద్యుచ్ఛక్తి శాఖామంత్రి డాక్టర్ కె. ఎల్. రావు నిన్న రాజ్యసభలో వెల్లడించారు.

దేశంలోని వరదల పరిస్థితిపై నాలుగు గంటల సేపు జరిగిన చర్చలో డాక్టర్ రావు జోక్యం చేసుకుంటూ, వరద ప్రమాదాన్ని గురించి హెచ్చరిక చేసే ఈ నిస్తంత్రీ కేంద్రాలు జల్పాయ్‌గురి ప్రాంతం, సూరత్, లక్నో, పాట్నాలలో నెలకొల్పుతారని తెలిపారు.

శ్రీ బంక బిహారీదాస్ (పి. ఎస్. పి) మరి 8 మంది పేరున గల ఈ తీర్మానం మీద శ్రీ చిత్త బాసు (ఎస్. బి) చర్చ ప్రారంభించారు.

ఉత్తర బెంగాల్‌లో వరద నిరోధక చర్యలను రూపొందించేందుకు కేంద్రం ఒక ప్రత్యేక సంఘాన్ని ఏర్పాటు చేసిందని కూడా డాక్టర్ రావు తెలియజేశారు. ఈ సంఘం 15 రోజులలో తన నివేదిక సమర్పిస్తుంది.

ప్రధానమైన ప్రాంతాలలో వరద ప్రమాదం సంభవించినపుడు పరిస్థితిని ఎదుర్కొనే దళాన్ని రూపొందించే ప్రతిపాదన కలదని మంత్రి చెప్పారు. ఈ పథకం క్రింద ఆ ప్రాంతాలలో వివిధ శాఖలు సంస్థలకు శిక్షణ నిస్తారు. ఈ దళాలు వరద పరిస్థితిని ఎదుర్కొన వలసినప్పుడు, సైన్యాన్ని పిలిపించడం జరుగుతుందని ఆయన చెప్పారు.

ఒరిస్సా కోస్తా జిల్లాలకు ఇటీవల తుఫాను దెబ్బను గురించి ఆయన ప్రస్తావిస్తూ, తుఫాను గురించి ముందుగా హెచ్చరిక చేసేందుకు కొన్ని కేంద్రాలను ఖగోళ శాఖ నిర్వహిస్తున్నదన్నారు.

తుఫాను ప్రమాదాలను గురించి ముందుగా తెలుసుకొనేందుకు నాలుగు నుంచి అయిదు రాడార్ కేంద్రాలు, విమానాలు అవసరమని అన్నారు. 48 గంటల ముందుగా తుఫాను హెచ్చరికలు చేయవచ్చునని, ప్రస్తుతం సమీప ప్రాంతాలలోని నౌకల ద్వారానే ఈ హెచ్చరికలు చేయడం జరుగుతున్నదని ఆయన తెలిపారు. ఇప్పుడు ఈ రాడార్ పద్ధతి నెలకొల్పేందుకు 6 నుంచి 10 కోట్ల రూపాయల దాకా అవసరమని, ఈ మొత్తం దీనిపై ఖర్చు పెట్టాలా? నీటిపారుదలపైన ఖర్చు పెట్టాలా అన్నది నిర్ణయించుకోవాలన్నారు.


కేంద్రం ఇంత వరకు వరద నిరోధక పథకాలపై 190 కోట్ల రూపాయల దాకా ఖర్చు పెట్టిందని, వరద నిరోధక చర్యలకు ఇంకా 2000 కోట్ల రూపాయలు అవసరమని మంత్రి సభ్యులకు తెలియజేశారు.

నాల్గవ ప్రణాళికలో వరద నిరోధానికి 400 కోట్ల రూపాయల విలువ గల పథకాలను రూపొందించడం జరిగిందని, ఈ మొత్తం మంజూరు విషయంలో [illegible] సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

———:o:———

న్యూఢిల్లీ, డిసెంబరు 17 : హోషియార్‌పూర్ నియోజకవర్గం నుంచి లోక్‌సభకు జరిగే ఉపఎన్నికలో పాటీ కాంగ్రెస్ అభ్యర్థిగా పంజాబ్ మాజీమంత్రి శ్రీ యాష్‌ను నిన్న కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయించింది.

మాజీ ముఖ్యమంత్రి రామ్‌కిషన్ ఎన్నికను ఎన్నికల ట్రిబ్యునల్ త్రోసిపుచ్చిన కారణంగా ఈ ఉప ఎన్నిక అవసరమైంది.



'కర్నూలుజిల్లా డోన్‌తాలూకా రామళ్ళకోట గ్రామం సమీపంలో జాతీయ ఖనిజాభివృద్ధిమండలి పరిశోధన జరిపినప్పుడుదొరికిన 7 వజ్రాలు.'

ఆంధ్రప్రదేశ్‌లో వజ్రాల పరిశ్రమ పునరుద్ధరణకు ప్రబల అవకాశాలు

రాయలసీమ, కృష్ణా, గోదావరి, మహబూబ్‌నగర్ జిల్లాలలో గనులున్నట్లు డా॥ చక్రవర్తి వివరణ

(స్వకీయ విలేఖరి)

కర్నూలు, డిసెంబరు 17 : ఆంధ్రప్రదేశ్‌లో కర్నూలు, అనంతపురం జిల్లాలలో వజ్రాలు ఎక్కువగా లభిస్తాయన్న అభిప్రాయాన్ని మధ్యప్రదేశ్‌లోని పన్నావజ్రపు గనుల ప్రాజెక్టు చీఫ్ ఇంజనీరు డా. జె. పి. చక్రవర్తి చెప్పారు.

ఆయన ఇంకా ఇలా చెప్పారు : ఆంధ్రప్రదేశ్‌లో లభించే వజ్రాలు దక్షిణాఫ్రికా వజ్రాలకు తీసిపోవు. ఆంధ్రప్రదేశ్‌లో 210 మైళ్ల పొడవు, 97 మైళ్ల వెడల్పు ప్రాంతములో వజ్రాల గనులు వున్నాయి. ఈ గనులున్న ప్రాంతాలు అనంతపురం కర్నూలు, బళ్ళారి, కడప, గుంటూరు, మహబూబ్‌నగర్, కృష్ణా, పశ్చిమగోదావరి జిల్లాలలో వున్నాయి.

ఆంధ్రప్రదేశ్‌లో భూగర్భంలో వజ్రపు గనులున్న తీరు చాలా ఆశాజనకంగా వున్నది.

ఒకప్పుడు ప్రసిద్ధిగాంచిన భారత వజ్ర పరిశ్రమను పునరుద్ధరించేందుకు ఆంధ్రప్రదేశ్‌లోని ఈ వజ్రపుగనుల తీరును శాస్త్రీయ పద్ధతులలో అన్వేషించి కనుగొని లాభదాయకంగా ఉపయోగించుకోవాలి.

ఇక ముందు కాలంలో పన్నావజ్రపుగనుల తీరును పూర్తిగా అభివృద్ధి పరచడం ద్వారా, ఆంధ్రప్రదేశ్‌లో రామళ్ళకోట, వజ్రకరూరు ప్రాంతాలలో వజ్రపుగనులను అభివృద్ధి పరచడం ద్వారాను భారతదేశము వజ్ర, పరిశ్రమ విషయంలో ప్రపంచములో వెనుకటి తన ప్రముఖ స్థానాన్ని తిరిగి సాధించవచ్చు.

వజ్రకరూరు, రామళ్ళకోట ప్రాంతాలలో మున్ముందు వజ్రపుగనుల అభివృద్ధికి సంబంధించి ప్రస్తుతము రామళ్ళకోట దగ్గర దర్యాప్తు జరుపుతున్నారు.

1725 వరకు ప్రపంచంలో భారతదేశము ఒక్కటే వజ్రాలు ఉత్పత్తి చేస్తూ వుండేది. 1725 లో బ్రెజిల్‌లో వజ్రపు రాయిని కనుగొన్నారు. 19 వ శతాబ్దము ద్వితీయార్థంలో దక్షిణాఫ్రికాలో వజ్రపు రాళ్లను కనుగొన్నారు.

ప్రపంచంలో చరిత్రాత్మకమైన వజ్రాలన్నీ ఆంధ్రప్రదేశ్‌లో త్రవ్వి తీసినవే. 787 న్నర కారెట్ల తూకంగల గ్రేట్ మొగల్ అనే వజ్రపు రాయి ఆంధ్రప్రదేశ్‌లోనే దొరికింది. 106 కారెట్ల తూకం గల కోహినూరు, 112 కారెట్ల తూకం గల హోప్ మొదలైన చాలా వజ్రాలు గుంటూరు జిల్లాలోని కొల్లూరు దగ్గర కృష్ణానది ఒడ్డున గల గనులలో దొరికినవే. 410 కారెట్ల తూకంగల పిట్ లేదా రీజెంట్ అనే వజ్రము కూడా కృష్ణా జిల్లాలో కృష్ణానది ఒడ్డున దొరికినదే. ఈ వజ్రాలను హైదరాబాద్ సమీపంలోనే గోల్కొండ మార్కెట్‌లో విక్రయించడం జరిగింది.

ఆంధ్రప్రదేశ్‌లో వజ్రాల గనులున్న ప్రాంతము నిజంగా చాలా విస్తృతంగా వుంది. 16, 17 శతాబ్దాలలో ఆంధ్రప్రదేశ్‌లోని వజ్రాల గనుల చాలా ఉచ్చదశలో వుండినవి. 19 వ శతాబ్దంలో ఈ వజ్రాల గనులు మూలపడిపోయినవి.

ఇలా వజ్రాల పరిశ్రమ క్రమంగా తగ్గిపోవడానికి, చాలా కారణాలు చెప్పబడుతున్నవి. వజ్రాలు వుండే రాళ్ళు భూగర్భంలో అయిపోవడము, గనుల త్రవ్వకంలో నీళ్లు పడడం వల్ల కలిగే యిబ్బంది, అప్పటి పరిపాలకుల దమన చర్యలు, వజ్రపుగనుల అన్వేషణా కార్యక్రమాలు ఒక పద్ధతిగా లేకపోవడం, మూఢనమ్మకాలు, ప్రపంచంలో ఇతర ప్రాంతాలలో వజ్రపుగనులు కనుగొనడం మొదలైనవి కొన్ని కారణాలు.

ఇప్పటికి కూడా అనంతపురం జిల్లాలో వజ్రకరూరు చుట్టుప్రక్కల, కర్నూలు జిల్లాలో రామళ్ళకోట, బనగానపల్లె, రామవరము గ్రామాల చుట్టుప్రక్కల ప్రజలు ప్రతి సంవత్సరం వర్షాలు కురియగానే వజ్రాలకై వెతకుతూ వజ్రాలు సేకరిస్తున్నట్లు తెలుస్తున్నది.

ఆంధ్రప్రదేశ్‌లోని వజ్రపు గనులను పూర్వం బాగా వినియోగించుకున్నప్పటికీ యిప్పుడు కూడా గనులు త్రవ్వేందుకు కావలసిన అవకాశాలు వున్నాయి. వజ్రాల ధరలు పెరిగిన దృష్ట్యా, గనుల త్రవ్వకం పద్ధతులు మెరుగైనందున, ప్రస్తుతము వజ్రాలను పారిశ్రామిక స్థాయిలో ఉపయోగించుకుంటున్నందున ఒకప్పుడు ఉన్నత స్థితిలో వుండిన ఆంధ్రప్రదేశ్ వజ్ర పరిశ్రమను పునరుద్ధరించాలి.

వజ్రపు గనుల అన్వేషణ, త్రవ్వకం దీనిని ఒక్క ప్రభుత్వం మాత్రమే చేపట్టగలదు. ఎందుకంటే ఇది చాలా ఖర్చుతో కూడిన పని.

గత మూడు నెలల్లో, రామళ్లకోట దగ్గర ఎన్. డి. పి. బృందమువారు 6 వజ్రాలను త్రవ్వితీశారు.

ఆంధ్రప్రదేశ్‌లో వజ్రపు గనుల ప్రాంతము విస్తృతంగా వున్నందున, మొదట క్రింది ప్రాంతాలలో వజ్రపుగనుల అన్వేషణా కార్యక్రమాన్ని క్రమపద్ధతిలో కొనసాగించడం మంచిది. (1) రామళ్లకోట—యానుబాయ్ [illegible] ప్రాంతము (2) బనగానపల్లె తూర్పు సమీప ప్రాంతాలనుండి మునుమడుగూరు గ్రామంవరకు (3) అనంతపురం జిల్లాలో వజ్రకరూరు, లతవరం ప్రాంతాలు, (4) కృష్ణా, తుంగభద్రా నదుల గట్లన వున్న "అలూవియల్ గ్రావెల్" ప్రాంతాలు.

భారతదేశ వజ్రాలను ముఖ్యంగా యూరోప్, అమెరికా, జపాన్ దేశాలు కొంటాయి. ఈ దేశంలో, దక్షిణాఫ్రికాలో వజ్రాల కోసం తీవ్రంగా అన్వేషణ జరుగుతున్నది.

ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు, అనంతపురం జిల్లాల్లో వజ్రాల పరిశోధన చేస్తే అధికంగా వజ్రాలు లభించగలవని మా అభిప్రాయము.

అధికంగా వజ్రాలను తీయుటకుగాను మానవుంతో గాక, విద్యుచ్ఛక్తి తదితర ఆధునిక యంత్రాలతో త్వరగా తీయుటకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. కర్నూలు జిల్లాలోని కేంద్ర ఖనిజాభివృద్ధి మండలి ప్రాజెక్టు ఆఫీసరు శ్రీ ధర్ చౌదరి ఇలా అన్నారు :

18 వ, 19 వ శతాబ్దంలో మొగల్ సామ్రాజ్యంలో వజ్రాల అన్వేషణ జరిగి వుండవచ్చునేమో గాని ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం అన్వేషణ వలన ఆంధ్రప్రదేశ్‌లో వజ్రాలు లభిస్తాయని పరిశోధన ద్వారా తెలుసుకోగలిగినాము. దాదాపు 200 సంవత్సరాలనుండి ఆధునిక పద్ధతులుగాని, శాస్త్రీయంగా వజ్రాలకోసం పరిశోధనలు జరుగలేదు. కర్నూలు జిల్లాలోని రామళ్లకోట, బనగానపల్లి గ్రామాల సమీపంలోను, కృష్ణ, తుంగభద్రా నదుల ఒడ్డుల దగ్గర లభ్యం కావచ్చునని పరిశోధన వలన తెలుస్తున్నది అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో... (8 వ కాలం తరువాయి)

బాద్ జట్టు ఏలూరును 29—28, 29—22 స్కోరుతోను, కొత్తగూడెం, హైదరాబాద్ సెంట్రల్‌వర్క్‌షాపును 27—29, 29—18, 29—17 స్కోరుతోను మహబూబ్‌నగర్, కరీంనగర్‌ను 29—22, 29—22 స్కోరుతోను, విజయవాడ వర్క్‌షాపు జట్టు హైదరాబాద్ సి. ఒ. ఎస్. ను 29—24, 29—9 స్కోరుతోను, విజయవాడ అసిస్టెంట్ స్టోర్స్ ఆఫీసు జట్టు మహబూబ్ నగర్‌ను 29—26, 29—[illegible] స్కోరుతోను, కొవ్వూరు, హైదరాబాద్ IIను 28—29, 29—20, 29—16 స్కోరుతోను, బందరు విజయవాడ వర్క్‌షాపును 29—16, 29—21 స్కోరుతోను, కొత్తగూడెం, భీమవరంను 29—7, 29—17 స్కోరుతోను ఓడించారు.

బ్యాడ్మింటన్‌లో భారత మోటార్స్ జట్టు విజయం

జగ్గయ్యపేట, డిసెంబర్ 17 : ఇక్కడ జరిగిన 15 వ రాష్ట్ర బాల్ బ్యాడ్మింటన్ పోటీలో రాజమండ్రి భారత్ మోటార్స్ జట్టు ఫైనల్స్‌లో కాకినాడ జయశ్రీ జట్టును 29—6, 29—22 తో ఓడించింది.

స్త్రీల పోటీలో లేడీస్ రిక్రియేషన్ క్లబ్ జట్టు గుంటూరు స్త్రీల కళాశాల జట్టును, బాలుర పోటీలో ఏలూరు శ్రీనివాస్ క్లబ్ జట్టు, గుడివాడ ఫెమింగ్ క్లబ్ జట్టును ఓడించారు.

నాగార్జునసాగర్ చీఫ్ ఇంజనీర్ శ్రీని. సూర్యనారాయణ విజేతలకు బహుమతులను యిచ్చారు.

జాతీయ బ్యాడ్మింటన్ పోటీలలో పాల్గొనేందుకు పురుషుల జట్టుకు కె. పిచ్చయ్య (కెప్టెన్) సి. సదాశివరెడ్డి, డి. భావన్నారాయణ, అహ్మదుల్లాఖాన్, టి. రామమోహనరావు, ఆర్. వి. అప్పారావు, బి. రాంబాబులను, స్త్రీల జట్టుకు వి. శ్రీనివాసమ్మ (కెప్టెన్), పి. శారద, డి. స్నేహలత, బి. నిర్మల, జాన్సీలక్ష్మి, కె. రాజేశ్వరిలను, బాలుర జట్టుకు ఎం. గోపాలకృష్ణ (కెప్టెన్) డి. దయాసాగర్, దిలీప్, సోమేశ్వరరావు, సిహెచ్. నారాయణ, సాంబశివరావు, రామమోహనరావులను ఎన్నిక చేశారు.

శ్రీ ముప్పన పోతరాజు, శ్రీ బి. బి. రాజారావు మేనేజర్లుగా వ్యవహరిస్తారు.

అంబాలా, డిసెంబరు 17 : కురుక్షేత్ర విశ్వవిద్యాలయం విద్యార్థినులు గత మంగళవారం ప్రారంభించిన సమ్మెను నిన్న విరమించినట్లు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు ప్రకటించారు.

ఒక విద్యార్థి విద్యార్థిని కొట్టిన సంఘటనపై బాలికలు సమ్మె ప్రారంభించారని రిజిస్ట్రార్ తెలిపారు.

రంజీ ట్రోఫీ

హైదరాబాద్‌కు దక్షిణమండలం ఛాంపియన్‌షిప్ అవకాశాలు

హైదరాబాద్, డిసెంబరు 17 : రంజీ ట్రోఫీ క్రికెట్‌లో మద్రాసుపై ఆట [illegible] తేడాతో గెలిచిన హైదరాబాద్ జట్టు ఇప్పుడు దక్షిణ మండలంలో అగ్రస్థానంలో వున్నది. దక్షిణ మండలం ఛాంపియన్‌షిప్ హైదరాబాద్‌కు లభించే అవకాశాలు బాగా వున్నాయి. అయితే రేపు కేరళతో జరిగే మ్యాచ్ ఫలితంపై ఇది ఆధారపడి వుంటుంది.

నిన్న ఆట ముగిసిన తరువాత మద్రాసుకు ఘోర పరాజయాన్ని నివారించడంలో సత్యేందర్ సింగ్ బ్యాటింగ్ చాలవరకు దోహదం చేసింది. అతడు రెండవ ఇన్నింగ్స్‌లో 170 నిముషాలసేపు బ్యాట్‌చేసి 78 పరుగులు తీశాడు. ఇందులో తొమ్మిది ఫోర్లు, ఆరు సిక్సర్లు వున్నాయి.

హైదరాబాద్ జట్టు నాయకుడు జయసింహ అద్భుతంగా గోవిందరాజు బంతి అద్భుతంగా బౌలుచేసి మద్రాసును 144 పరుగులకే అవుట్ చేశారు. జయసింహ 46 పరుగులకు ఆరు వికెట్లను, గోవిందరాజు 25 పరుగులకు నాలుగు వికెట్లను [illegible].

హైదరాబాద్ [illegible] రెండవ ఇన్నింగ్స్ [illegible].

అయితే మద్రాసు బౌలర్ భాస్కర్ 34 పరుగులకు నాలుగు వికెట్లు తీసి హైదరాబాద్ కష్టపడవలసిన పరిస్థితి ఏర్పడింది.

ఈ మ్యాచ్ వివరాలు మద్రాసు మొదటి ఇన్నింగ్స్ 196, హైదరాబాద్ మొదటి ఇన్నింగ్స్ 9 వికెట్లకు 284 పరుగులు, మద్రాసు రెండవ ఇన్నింగ్స్ : రమేష్—0, రాజగోపాల్—27, వెంకటరాఘవన్—8, దార్వ్—9, సత్యేందర్ సింగ్—78, నవాబ్ హుస్సేన్—6, ప్రభాకర్—0, ధర్మలింగం—4, భాస్కర్—2, కుమార్—4, కళ్యాణసుందరం—0, ఆదనం—6, మొత్తం—144.

హైదరాబాద్ రెండవ ఇన్నింగ్స్—అబిద్ అలీ (రనౌట్)—8, జయంతిలాల్—9, అబ్బాస్ అలీ బేగ్—25, పటౌడీ నవాబ్—7 (నాటౌట్), జైసింహ—4, సంతోష్‌రెడ్డి (నాటౌట్)—5, మొత్తం నాలుగు వికెట్లకు 58 పరుగులు.

లండన్-సిడ్నీ కార్ల పందెం: ఆండ్రూకోవాన్ విజయం

ప్రథమ విజేతగా వస్తున్న బియాంచీకి కారు ప్రమాదం తీవ్ర గాయాలు

సిడ్నీ, డిసెంబర్ 17 : లండన్ నుంచి సిడ్నీ వరకు (10వేల మైళ్ళు) జరిగిన కార్ల రేసులో స్కాట్లండ్‌కు చెందిన ఆండ్రూకోవాన్ ప్రథమునిగా వచ్చి 10 వేల స్టెర్లింగుల బహుమతిని చేజిక్కించుకొన్నాడు.

కోవాన్ నడుపుతున్న హిల్‌మన్ హంటర్ కారు లక్ష్యాన్ని చేరుకోగానే అతడి యాత్ర ముగిసినట్లు సూచిస్తూ న్యూసౌత్‌వేల్స్ ప్రధాని రాబిన్ ఆస్కిన్ జెండా వూపారు.

లక్ష్యాన్ని అసలు మొదట చేరుకున్నది బెల్జియంకు చెందిన పాడీహోప్ కిర్క్. అయితే పాయింట్ల ప్రకారం కోవాన్ ప్రథముడుగా వచ్చినట్లు తాత్కాలికంగా ప్రకటించారు.

కోవాన్, అతడి సహాయులు కోయిల్‌లు ఈ ఏడాది మాంటేకార్లో కార్ల పందెంలో గెలిచారు.

ఈ పోటీలో మిక్కిలి దురదృష్టవంతుడయిన వ్యక్తి బెల్జియానికి చెందిన లూసియన్ బియాంచీ అని చెప్పాలి. కోవాన్ ప్రథముడిగా వచ్చినా ప్రజలంతా బియాంచిపట్ల సానుభూతిని చూపుతున్నారు.

బియాంచీ చివరి వరకు ప్రథముడుగానే వుంటూవచ్చాడు. అయితే గమ్యస్థానం ఇకనాలుగు మైళ్ళు వుండగా అతడికారు మరో చిన్నకారుకు ఢీ కొన్నది. అతడి తలకు బలమైన గాయాలు తగిలాయి. వెంటనే ఆసుపత్రిలో చేర్చారు. ఈ సంఘటనలో బియాంచీకి 10 వేల షిల్లింగ్‌ల బహుమతి చేతిదాకా వచ్చి జారిపోయింది. బియాంచీ వెనుక వస్తున్న కోవాన్ అగ్రస్థానంలోకి వచ్చాడు.

బియాంచీ ఈ ఏడాది లీమాన్స్ కార్ల పందెంలో ప్రథముడిగా వచ్చి వున్నాడు.

అమెరికా డేవిస్‌కప్ జట్టు : గ్రేబ్నర్ మినహాయింపు

బ్రిస్‌బేన్, డిసెంబరు 17 : ఈ నెం 26 నుంచి 28 వరకు అడిలైడ్‌లో అమెరికా, ఆస్ట్రేలియాల మధ్య జరిగే డేవిస్ కప్ టెన్నిస్ ఛాలెంజి రవుండులో పాల్గొనే అమెరికా జట్టునుంచి క్లార్క్ గ్రేబ్నర్‌ను మినహాయించారు. ఇప్పుడు అమెరికా జట్టులో ఆర్థర్ యాష్, స్టాన్‌స్మిత్, బాబ్‌లట్జ్, చార్లీ పాసారెల్ వుంటారు. ఆస్ట్రేలియా జట్టులో బిల్‌లారీ, రాయ్ ఎమర్సన్, ఫిల్ డెంట్, జాన్ అలెగ్జాండర్‌లు వుంటారు.

ఖాజిం హుస్సేన్ బ్యాడ్మింటన్ పోటీ : రెండవరోజు ఫలితాలు

విజయవాడ, డిసెంబర్ 17 : ఇక్కడ ఆర్. టి. సి. రిక్రియేషన్ క్లబ్ ఆధ్వర్యాన జరుగుతున్న ఖాజిం హుస్సేన్ స్మారక బ్యాడ్మింటన్ పోటీలలో రెండవరోజుగా నిన్న హైదరా

(మిగతా 4వ కాలంలో)

Printed and Published for Nageswara Rao Estates Private Ltd. by . Radhakrishna at the Andhra Patrika Press Gandhinagar Vijayawada-3 Editor : S. Sambhu Prasad Phone Vijayawada 5667 5226